ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -163 పేజీలు - 08 వెల - 04/- శుక్రవారం 4 ఏప్రిల్ 2025

# వైకాపా కుటిల రాజకీయాలపై అప్రమత్తంగా ఉండాలి

**.పాస్టర్ ప్రవీణ్ మరణంపై దమారమే ఇందుకు నిదర్శనం**

**పల్లె నిద్రతో ప్రజా సమస్యలు గుర్తించండి**

**కేబినేట్ భేటీ తరవాత మంత్రులతో సిఎం చంద్రబాబు**



అమరావతి,ఏప్రిల్ 3 ఆంధ్ర ప్రగతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్‌లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. డ్రోన్ కార్పొరేషన్ స్వతంత్ర విభాగంగా ఏర్పాటుకు ఆమోదం తెలిపారు. అనకాపల్లి జిల్లాలో క్యాపిటివ్ పోర్టుకు కేబినెట్ అనుమతి ఇచ్చింది. విద్యుత్ శాఖలో రూ.710 కోట్ల రుణం కోసం హడ్కోకి ప్రభుత్వ గ్యారెంటీ ఇస్తూ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. సాగర్ ఎడుమ కాలువ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏపీలో త్రీస్టార్ సహా ఇతర ప్రీమియం హోటళ్ల అభివృద్ధికి బార్ లైసెన్స్ ఫీజు తగ్గింపు ప్రతిపాదనకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. యువజన సర్వీసులు, పర్యాటక, సాంస్కృతిక శాఖల్లో వివిధ జీవోల రేటిఫికేషన్‌కు కూడా ఏపీ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. మిగతాది 2లో...

**డ్రోన్ కార్పొరేషన్ స్వతంత్ర విభాగంగా ఏర్పాటు**

**అనకాపల్లి జిల్లాలో క్యాపిటివ్ పోర్టుకు అనుమతి**

**ప్రీమియం హోటళ్ల బార్ లైసెన్స్ ఫీజు తగ్గింపు**

**మీడియా నూతన అక్రిడేషన్ల నిబంధనలకు ఆమోదం**

**ఎపి కేబినేట్‌లో పలు అంశాలపై చర్చ**

# రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

**సభలో ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు**

**సుదీర్ఘ చర్చ అనంతరం ఓటింగ్**

**బిల్లు రాజ్యాంగంపై దాడి అన్న సోనియా**



న్యూఢిల్లీ,ఏప్రిల్ 3 ఆంధ్ర ప్రగతి: సుదీర్ఘ చర్చ తర్వాత లోక్‌సభలో ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గురువారం ఎగువసభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభించారు. ఈ బిల్లుపై బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ ప్రక్రియ నిర్వహించగా. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి. రాజ్యసభలోనూ దీనిపై చర్చ కోసం 8 గంటలు కేటాయించారు. అవసరమైతే సమయాన్ని పెంచనున్నారు. అనంతరం ఓటింగ్ చేపడతారు. ఎగువ సభలోనూ అధికార ఎన్డీయేకు స్వల్ప ఆధిక్యం ఉండటంతో బిల్లు గట్టెక్కడం లాంఛనమే అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. మిగతాది 2లో...

# తిరుపతి-పళని బస్ సర్వీస్ ప్రారంభం

**పుణ్యక్షేత్రాల సందర్శనకు మంచి అవకాశం**

**- మంగళగిరిలో ప్రారంభించిన డిప్యూటి సిఎం**



అమరావతి,ఏప్రిల్ 3 ఆంధ్ర ప్రగతి: తిరుపతి - పళని బస్సు సర్వీసును డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభోత్సవం చేశారు. భక్తుల అవసరాలను అర్థం చేసుకున్నాను.. అందుకే తిరుపతి-పళని బస్సు సర్వీసును ప్రారంభిస్తున్నాం అన్నారు.. మంగళగిరి జనసేన కార్యాలయంలో తిరుపతి - పళని బస్సు సర్వీస్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మిగతాది 2లో...

# ఎయిడ్స్ నియంత్రణలో ఏపీ భేష్...

**ప్రశంసించిన 'నాకో'**

**90వ దశకంలో అనేకమందిని బలిగొన్న ఎయిడ్స్ మహమ్మారి**

**అప్రమత్తమైన ప్రభుత్వాలు క్రమంగా ప్రజల్లోనూ అవగాహన**

**తాజాగా ఎయిడ్స్ నియంత్రణపై నాకో నివేదికలో ఏపీకి ఏడో స్థానం**

అమరావతి,ఏప్రిల్ 3 ఆంధ్ర ప్రగతి: 90వ దశకంలో హెచ్ఐవీ-ఎయిడ్స్ మహమ్మారి కారణంగా పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. అనేక కుటుంబాలు సామాజికంగా పతనావస్థకు చేరుకున్నాయి. మిగతాది 2లో...

NACO

# ట్రంప్ సుంకాలపై కేంద్రం స్పందించాలి : రాహుల్ గాంధీ



**అమెరికా విధించిన సుంకాలు మన ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేస్తాయన్న రాహుల్ గాంధీ**

**ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చెప్పాలని డిమాండ్**

**రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన అనురాగ్ ఠాకూర్**

ఏప్రిల్ 3 ఆంధ్ర ప్రగతి: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ ఉత్పత్తులపై విధిస్తున్న సుంకాల విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పందించాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ, అమెరికా సుంకాలు మన ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీస్తాయని అన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోబోతుందో స్పష్టం చేయాలని ఆయన కోరారు. మిగతాది 2లో...

# వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ

**మద్యం కుంభకోణం కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించిన ధర్మాసనం**

అమరావతి,ఏప్రిల్ 3 ఆంధ్ర ప్రగతి: మద్యం కుంభకోణం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మిథున్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది. మిగతాది 2లో...



# చట్టాన్ని ఎలా చేతుల్లోకి తీసుకుంటారు

**గచ్చీబౌలి భూములపై ప్రభుత్వానికి షాక్**

**చెట్ల నరికివేతపై ధర్మాసనం సీరియస్**

**ఎలాంటి పనులు చేపట్టవద్దన్న సుప్రీం ధర్మాసనం**



5లో

# జెసిబి పాలన పోయింది పట్టాలిచ్చే పాలన వచ్చింది

**క్రమంగా వరుసగా అభివృద్ధి కార్యక్రమాలు**

**ఉండవల్లిలో మన ఇల్లు -మన లోకేష్ కార్యక్రమం**

**దంపతులకు తొలిగా శాశ్వత నివాస పట్టా అందచేత**

**అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని లోకేశ్ హామీ**

2లో





# జగన్‌పై అడ్డగోలు విమర్శలను సహించేది లేదు

**స్థాయిని మరచి మాట్లాడుతున్న లోకేశ్**

**ఘాటుగా హెచ్చరించిన మాజీమంత్రి అంబటి**

అమరావతి,ఏప్రిల్ 3 ఆంధ్ర ప్రగతి: నారా లోకేష్ అవకాశం వచ్చినప్పుడల్లా స్థాయిని మించి మాట్లాడుతు న్నారని మంత్రి నారా లోకేష్‌పై మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. వైఎస్ జగన్ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు.. కళ్లు నెత్తి మీదకి ఎక్కి.. వాపును బలుపు అనుకుని ఒళ్లు బలిసి లోకేష్ మాట్లాడుతున్నాడు.. మిగతాది 2లో...

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# తిరుపతి-పళని బస్ సర్వీస్ ప్రారంభం




(మొదటి పేజి తరువాయి)

ముఖ్య అతిథిగా డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ హాజరుకాగా.. ఈ కార్యక్రమంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎండీ ద్వారకా తిరుమలరావు పాల్గొన్నారు.. కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు వేద ఆశీర్వచనం చేశారు వేద పండితులు.. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. మురుగన్ ఆలయాల సందర్శనలో భాగంగా పళని ఆలయానికి వెళ్లినప్పుడు కొందరు భక్తులు తిరుపతి బస్సు కావాలని విజ్ఞప్తి చేశారు.. భక్తుల విజ్ఞప్తి మేరకు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లగానే ఆమోదించారు.. తిరుపతి - పళని బస్సు సర్వీస్ ప్రారంభించటం ఆనందకరంగా ఉందన్నారు.. మురుగన్ భక్తుల కోరిక బలీయంగా ఉంది కాబట్టే అనుకున్న అర గంటలోనే శాంక్షన్ వచ్చింది.. ఇది భక్తులకు చాలా సౌకర్యంగా ఉంటుంది.. ఎంతో కాలంగా పళని వాసులు తిరుపతి బస్సు సర్వీస్ కోసం ఎదురు చూశారు.. ఫిబ్రవరిలో నేను వెళ్లిన సమయంలో భక్తుల అవసరాలను అర్థం చేసుకుని బస్సు ఏర్పాటు- చేశాం అన్నారు.. కొత్త సర్వీస్ తో ప్రయాణ సమయం తగ్గుతుంది.. ఈ బస్సుతో సమీప ఆలయాలు కూడా సందర్శించవచ్చు.. ఈ బస్సు వల్ల రెండు ప్రాంతాల భక్తులకు ఉపయోగకరంగా ఉంటు-ంది.. బస్సు సర్వీస్ కు తోడ్పడిన సీఎం చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్..ధన్యవాదాలు తెలిపారు

# వైకాపా కుటిల రాజకీయాలపై అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజి తరువాయి)

మీడియా అక్రిడేషన్ల నూతన నిబంధనలకు ఆమోదం తెలిపింది. నాగార్జునసాగర్ ఎడమ కాలువపై చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భాగంగా వెంపాడులో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సుమారు రూ.45 కోట్ల నిధుల మంజూరుకు ఆమోదం తెలిపింది. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును జలహారతి కార్పొరేషన్ పేరిట ప్రత్యేక వాహక ప్రాజెక్టుగా పరిగణిస్తూ ఏపి కేబినెట్ ఆమోదం తెలిపింది.

ఆంధ్రప్రదేశ్ డ్రోన్ కార్పొరేషన్‌ను (ఏపీడీసీ) ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటె-డ్ (ఏపీఎస్ఎఫ్ఎల్) నుంచి విడదీసి స్వతంత్ర సంస్థగా ఏర్పాటు- చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో డ్రోన్ సంబంధిత అంశాలన్నింటికీ నోడల్ ఏజెన్సీగా ఏపీడీసీ వ్యవహరించనుంది. యువజన, పర్యాటక శాఖ జీవోల ర్యాటిఫికేషన్‌కు ఆమోదం తెలిపింది. జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు- చేసేందుకు ఆమోదం. జలహారతి కార్పొరేషన్ ద్వారా పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు రూపకల్పనకు ఆమోదం ఇచ్చింది. ఈ సమావేశంలో డిప్యూటీ- సిఎం పవన్ కళ్యాణ్, ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, వివిధశాఖల మంత్రులు, ప్రభుత్వ ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

రాజకీయ లబ్ది కోసం బట్టకాల్చి మీద వేసే చర్యలకు వైకాపా దిగుతోందని, ఇలాంటి వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రులను సిఎం చంద్రబాబు హెచ్చరించారు. అలాగే పల్లె నిద్రతో ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు. ఇకపోతే పాస్టర్ ప్రవీణ్ మరణం విషయంలో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవాలని వైసీపీ చూస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు. కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో ప్రత్యేకంగా భేటీ అయిన సీఎం.. పలు రాజకీయ అంశాలను ప్రస్తావించారు. ప్రవీణ్ మరణానికి సంబంధించి సీసీ కెమెరాల్లో ఒక్కో అంశం బయటకు వస్తోందన్నారు. ప్రవీణ్ డెత్ మిస్టరీ ఛేదనలో సీసీ కెమెరాలది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. మనం అప్రమత్తంగా లేకుంటే.. బాబాయ్ గొడ్డలి, కోడికత్తి, గులకరాయి తరహాలో అన్నీ మనపైనే వేస్తారని అన్నారు. చేసిన మంచి చెప్పుకోవడానికి ఇబ్బందులు పడుతుంటే లేని నిందలు మనపై వేసే కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. సోషల్ మీడియాలో మంచి ఉద్దేశంతో పోస్టులు పెడుతుంటే వాటిని వక్రీకరించి చెడు సందేశాలను వ్యాప్తి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నింటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొడదామని మంత్రులకు సీఎం సూచించారు. గత వైసీపీ ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలను ఆప్కాస్ ద్వారా దుర్వినియోగం చేసిందని విమర్శించారు. విచ్చలవిడి నియామకాలతో వ్యవస్థలను నాశనం చేశారన్నారు. ఒక టీటీడీలోనే 4వేల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులున్నారని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలకు సరైన విధివిధానాలు అవసరమన్నారు. కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి ఔట్ సోర్సింగ్ నియామకాలను సక్రమ పద్ధతికి తీసుకొద్దామని తెలిపారు. స్వర్ణ గ్రామం పేరుతో ఉన్నతాధికారులు పల్లె నిద్ర చేయాలి అని సీఎం ఆదేశించారు. ఉన్నతాధికారులు 3 రోజులు, 2 రాత్రులు పల్లెనిద్ర చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి పల్లెనిద్ర, పల్లె వెలుగు, స్వర్ణ గ్రామం పేర్లు పరిశీలన చేయాలన్నారు. ఇరుగుపొరుగు రాష్ట్రాలతో పోలిస్తే ఏపీ ఇచ్చే సంక్షేమ పథకాలు నాలుగు రెట్లు అధికమని చెప్పుకొచ్చారు. ఇంత చేసి సరైన ప్రచారం చేసుకోలేక పోతున్నాం అని కేబినెట్ అనంతరం సీఎం అన్నట్లు- తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కర్మయోగి-ట్రైనింగ్ ప్రోగ్రామ్‌పై కేబినెట్‌లో చర్చించారు. విజన్ 2047పైన మంత్రులతో చర్చించారు. శాఖలకు స్వయంప్రతిపత్తి కల్పించే దిశగా ఆప్కాస్‌ను ఎలా వినియోగించాలి, ఆప్కాస్ పైన మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు- చేసే యోచనపై క్యాబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించినట్లు- తెలుస్తోంది. ఋషికొండ ప్యాలెస్‌ను వినియోగంలోకి ఎలా తీసుకురావాలి అనే అంశంపై చర్చించాలని తెలిపారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఋషికొండ ప్యాలెస్‌ను సందర్శించి అభిప్రాయలు చెప్పాలని మంత్రులతో ముఖ్యమంత్రి అన్నారు.

# జెసిబి పాలన పోయింది
# పట్టాలిచ్చే పాలన వచ్చింది

**అమరావతి,ఏప్రిల్ 3 ఆంధ్ర ప్రగతి:**

యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలో భాగంగా మంగళగిరి నియోజకవర్గంలోని తాడేపల్లి మండలం ఉండవల్లిలో సీతామహాలక్ష్మికి మంత్రి నారా లోకేష్ ఇంటి పట్టా అందించారు. గురువారం మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లిలో మన ఇల్లు మన లోకేష్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రాజమండ్రి గోవిందు, సీతామహాలక్ష్మీ దంపతులకు ఉండవల్లిలో తొలి శాశ్వత ఇంటి పట్టాను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుప్పం, హిందూపూర్ లాగా మంగళగిరిని టిడిపి కంచుకోటగా నిర్మిస్తానని అన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వంలో పేదలందరికీ ఉచితంగా ఇంటి పట్టాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.. దశాబ్దాలుగా నివాసం ఉంటున్న చోటే పట్టాలు ఇవ్వాలని కోరారు.. మొదటి విడతగా మూడు వేల మందికి ఇంటి పట్టాలు ఇస్తున్నామన్నారు. అయితే, తాను మొదటిసారి మంగళగిరిలో పోటీచేసి ఓడిపోయా.. మొదటి రోజు బాధపడినా మరుసటి రోజు నుంచి ప్రజల మనసులు గెలవాలని పని చెయ్యడం మొదలు పెట్టానని మంత్రి లోకేష్ వెల్లడించారు. 2024లో నన్ను గెలిపించాలని కోరా.. ఎవరూ ఊహించని విధంగా రికార్డు మెజారిటీతో నన్ను గెలిపించారు అని మంత్రి నారా లోకేష్ తెలిపారు. స్వచ్ఛ మంగళగిరి పేరుతో దేశంలో ఈ నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా తయారు చేయాలని పని చేస్తున్నాను.. మంగళగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంగళగిరిలో అత్యంత ఆధునిక వసతులతో వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తాం.. ప్రభుత్వ నిధులతో పాటు దాతల సహకారంతో అభివృద్ధి పనులు చేపడతానని అన్నారు. మంగళగిరి చేనేతలు, స్వర్ణకారుల కోసం ప్రత్యేక నిర్మాణాలు చేపడతామని



నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో జేసీబీ పాలన పోయి పేదలకు పట్టాలిచ్చే ప్రభుత్వం వచ్చిందని మంత్రి నారా లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 10నెలల్లో మంగళగిరిలో తొలి పట్టాకు శ్రీకారం చుట్టామన్నారు. లోకేష్ గెలిస్తే మంగళగిరిలో ఉన్న ఇళ్లు పీకేస్తారంటూ చేసిన అసత్య ప్రచారం నోర్లు 10 నెలల్లో మూయించామని తెలిపారు. మూడు దశల్లో అన్ని సమస్యలు పరిష్కారం చేసి తీరుతామని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే కీలక హామీ మంగళగిరి నుంచి ప్రారంభిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తొలిదశలో 3 వేల మందికి మంగళగిరిలోనే ఇళ్ల పట్టాలు, బట్టలు పెట్టి మరీ అందిస్తున్నామన్నారు. అధికారంలో లేనప్పుడే సొంత ఖర్చులతో 26 సంక్షేమ పథకాలు అందచేశామని అన్నారు. స్వచ్ఛ మంగళగిరి పేరిట స్వచ్ఛతలో మంగళగిరి దేశంలో మొదటి స్థానంలో ఉండేలా కృషి చేస్తున్నామన్నారు. ఇటీ-వల మంత్రివర్గంలో ఆమోదం పొందిన 100 పడకల ఆసుపత్రికి త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల సాయంతో 50కి పైగా పథకాలు మంగళగిరిలో అమలయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. అన్ని రంగాల్లో మంగళగిరిని నెంబర్ 1 స్థానంలో నిలబెట్టేందుకు స్థానిక ఎమ్మెల్యేగా కృషి చేస్తున్నానని తెలిపారు. రెడ్ బుక్ కోసం పోలీసులు పనిచేస్తే తప్పేముందని మంత్రి ప్రశ్నించారు. చట్టవిరుద్ధంగా పని చేసిన వారిని రెడ్ బుక్‌లో చేర్చుతామని నాడు చెప్పా.. ఇప్పుడు పోలీసులు చట్ట ప్రకారం పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం పోయి తిరిగి అంబేద్కర్ రాజ్యాంగం అమలవుతోందన్నారు. రెడ్ బుక్ దెబ్బకి ఒకరికి గుండెపోటు వస్తే మరొకరు చెయ్యి విరకొట్టుకున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ కుట్రల పట్ల ప్రభుత్వంతో ప్రజలూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కుల, మత ప్రాంత విద్వేషాలు రెచ్చగొట్టడంలో వైసీపీ నేతలు ఆరితేరారని మండిపడ్డారు. అందుకే ఫాస్టర్ ప్రవీణ్ మరణం దర్యాప్తుపై ఆయన కుటుంబసభ్యులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నా, వైసీపీ రాజకీయ లబ్ది పొందాలని చూస్తోందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కుట్రలకు ఆ పార్టీ వెనుకాడదన్నారు. సొంత తల్లి, చెల్లికి సమాధానం చెప్పుకోలేని జగన్ ఇక ప్రజలకు ఏం చెప్తారని ప్రశ్నించారు. విజనరీ, పిజనరీకి తేడా ప్రజలు గమనిస్తున్నారన్నారు. విజనరీ భవిష్యత్తు తరాలు గురించి ఆలోచించి ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందిస్తారన్నారు. నాడు కంప్యూటర్‌లు అన్నం పెడతాయా అని విమర్శించిన వాళ్ళు ఉన్నారని అన్నారు. 90వ దశకంలో చంద్రబాబు ఏం చేశారో ఇప్పుడు చాలా మంది సమీక్షిస్తున్నారన్నారు. పీజనరీ చూపు ఎప్పుడు జైలు వైపు, విధ్వంసం వైపే ఉంటు-ంది కాబట్టి పీ4 ఫలాలు తెలియవంటూ మంత్రి లోకేష్ వ్యాఖ్యలు చేశారు. కాగా.. మంగళగిరిలో దశాబ్దాల సమస్యకు 10 నెలల్లో పరిష్కారం చూపారు మంత్రి లోకేష్. మొదటి విడతలో ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న 3 వేలమందికి శాశ్వత పట్టాలు అందజేయనున్నారు. స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందచేసేలా లోకేష్ ప్రణాళికలు రూపొందించారు. 12వ తేదీ వరకు నియోజకవర్గంలో మన ఇల్లు - మన లోకేష్ కార్యక్రమాన్ని మంత్రి లోకేష్ స్వయంగా చేపట్టనున్నారు.

# వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ

(మొదటి పేజి తరువాయి)

వైసీపీ హయాంలో భారీ మద్యం కుంభకోణం జరిగిన సంగతి తెలిసిందే. దీనిపై గతేదాడి సెప్టెంబరు 23న సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో కేసులో తన పేరు చేర్చి ఎక్కడ అరెస్టు చేస్తారేమో అనే భయంతో హైకోర్టును ఎంపీ మిథున్ రెడ్డి ఆశ్రయించారు. తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. అలాగే మధ్యంతర ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ అనుబంధ పిటిషన్ సైతం వేశారు. అయితే దీనిపై మార్చి 24న హైకోర్టులో వాదనలు జరిగాయి. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును ఏప్రిల్ 3కి వాయిదా వేసింది. ఈ మేరకు మిథున్ రెడ్డి వేసిన పిటిషన్‌ను కొట్టి వేస్తూ తీర్పు వెలువరించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లపాటు అన్ని ప్రభుత్వ శాఖలూ విధ్వంసం అయిన సంగతి తెలిసిందే. ఇదే క్రమంలో ఎక్సైజ్ శాఖలోనూ అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయి. ప్రభుత్వమే మద్యం షాపులు తెరిచి విక్రయాలు చేపట్టింది. ఇష్టం వచ్చిన వారికి టెండర్లు కేటాయించింది. అలాగే వైసీపీ నేతలే మద్యం తయారు చేసి షాపులకు తరలించి వేల కోట్లు- గడించారని పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. మద్యం దుకాణాల్లో ఆన్ లైన్ నగదు చెల్లింపులు చేయకుండా నేరుగా డబ్బులు తీసుకుని ప్రభుత్వ ఖజానాకు గండికొట్టారని, మద్యం సరఫరాలోనూ అనేక అవకతవకలు జరిగాయని ఆరోపణలు గుప్పుమన్నాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఏపీ బెవరేజ్ కార్పొరేషన్ అప్పటి ఎండీ వాసుదేవరెడ్డిపై కేసు నమోదైంది. అయితే విచారణ సందర్భంగా వాసుదేవరెడ్డి ఇచ్చిన 161 స్టేట్‌మెంట్‌ను పరిశీలిస్తే నచ్చిన కంపెనీలకు మద్యం ఆర్డర్లు ఇవ్వడంలో మిథున్‌రెడ్డి కీలకపాత్ర పోషించినట్లు- తెలుస్తోంది. ఈ భయంతోనే వైసీపీ ఎంపీ హైకోర్టును ఆశ్రయించారు. ఎంపీ మిథున్ రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై మార్చి 23న వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా సీఐడీ తరఫున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా, మిథున్ రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది టి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పిటిషనర్ తండ్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతికి శస్త్రచికిత్స జరిగిందని, ఆయన్ను చూసేందుకు వచ్చినప్పుడు పిటిషనర్‌ను సీఐడీ అధికారులు అరెస్టు చేసే ప్రమాదం ఉందని నిరంజన్ రెడ్డి కోర్టుకు తెలిపారు. అయితే ఈ కేసులో పిటిషనర్‌ను నిందితుడిగానే చేర్చలేదని, ఆయనకు ఎలాంటి నోటీ-సు ఇవ్వలేదని, విచారణకు హాజరుకావాలని ఆదేశించలేదని సిద్ధార్థ లూథ్రా వెల్లడించారు. ఎఫ్ఐఆర్‌లో ఎంపీ పేరు లేదని, అపరిపక్వ దశలో ఉన్న కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేశారని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రత్యేక అధికారిగా ఉన్న సత్యప్రసాద్ ఇచ్చిన 164 స్టేట్‌మెంట్ ఆధారంగా మిథున్‌రెడ్డిని మద్యం కుంభకోణం కేసులో నిందితుడిగా చేర్చబోతున్నారని వచ్చిన మీడియా కథనాలు ఆధారంగా బెయిల్ కోరారని పేర్కొన్నారు. అలా ముందస్తు బెయిల్ కోరడానికి వీల్లేదని లూథ్రా స్పష్టం చేశారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లికార్జునరావు.. పిటిషనర్‌ను ఏప్రిల్ 3 వరకూ అరెస్టు చేయవద్దని ఆదేశాలు జారీ చేశారు. అలాగే తీర్పును ఏప్రిల్ 3కి వాయిదా వేశారు. ఈ మేరకు తాజాగా నేడు తీర్పు వెలువరించారు.

# జగన్‌పై అడ్డగోలు విమర్శలను సహించేది లేదు

(మొదటి పేజి తరువాయి)

లోకేష్ నీ స్థాయి ఏంటో తెలుసుకో.. 2019లో పార్టీ ఓడిపోవడానికి మీరు కూడా ఒక కారణం అని గుర్తుంచుకోండి.. తెలుగుదేశం పార్టీకి 23 సీట్లు వస్తే మీరు ఓడిపోయారు.. కూటమికి 164 సీట్లు వస్తే మీరు గెలిచారు అని వ్యాఖ్యానించారు.. అబద్ధాలు ఆడటంలో లోకేష్.. చంద్రబాబును మించిపోయాడు అని ఎద్దేవా చేశారు.. జగన్ తెచ్చిన కంపెనీలను లోకేష్ ఆయనే తెచ్చానని చెప్పుకుంటున్నాడు.. జగన్ తెచ్చిన కంపెనీలకు లోకేష్ శంకుస్థాపన చేస్తున్నాడు.. దావోస్ వెళ్లి చంద్రబాబు, లోకేష్ ఏం కంపెనీలు తెచ్చారు? అని ప్రశ్నించారు. చంద్రబాబు 52 రోజులు పాటు జైలుకి వెళ్లిన ప్రిజనరి అని లోకేష్ గుర్తుపెట్టుకోవాలని అంబటి సెటైర్లు వేశారు.. మీ సహచర మంత్రివర్గ సభ్యులు.. నీ గురించి ఏం చెప్పుకుంటున్నారో ముందు తెలుసుకోవాలన్న ఆయన.. జగన్ కి జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇచ్చామని లోకేష్ చెప్తున్నాడు.. జగన్ మిర్చి యార్డుకు వచ్చినప్పుడు పోలీసులు సెక్యూరిటీని కల్పించలేదు.. జగన్ ప్రజల్లోకి వస్తే మీ సెక్యూరిటీ ఆపలేదు అది గుర్తుపెట్టుకోండి అని హెచ్చరించారు.. మద్దతు ధరతో మిర్చి ఒక బస్తా ప్రభుత్వం కొనుగోలు చేస్తే నేను మీకు నమస్కారం చేస్తాను అన్నారు.. ఇక, మద్యపాన ప్రియులంతా చంద్రబాబుని తిట్టుకుంటున్నారు.. చంద్రబాబు అందించే 99 రూపాయల మద్యం తాగగానే అరగంటలో దిగిపోతుందట అని కామెంట్ చేశారు. మరోవైపు.. వక్ఫ్ బోర్డ్ బిల్లు రాజ్యాంగ విరుద్ధమైనది అందుకే మేం వ్యతిరేకించామని అంబటి రాంబాబు స్పష్టం చేశారు..

# ఎయిడ్స్ నియంత్రణలో ఏపీ భేష్...

(మొదటి పేజి తరువాయి)

ప్రభుత్వాలు అప్రమత్తమై నివారణ చర్యలు తీసుకోవడం, ఎయిడ్స్ కు ఔషధాలు రావడం, ప్రజల్లో అవగాహన పెరగడం వంటి కారణాలతో ఈ ప్రాణాంతక వ్యాధి నెమ్మదించింది. తాజాగా, ఎయిడ్స్ నియంత్రణలో ఏపీ మెరుగైన పనితీరు కనబర్చినట్టు కేంద్రం వెల్లడించింది. నాకో (నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్) నివేదికలో ఏపీ ఏడో స్థానంలో నిలిచింది. గతేడాది ఏప్రిల్-డిసెంబర్ మధ్య ఏపీ శాక్స్ (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ) మెరుగైన పనితీరు కనబర్చినట్టు నాకో వెల్లడించింది. ఎయిడ్స్ నియంత్రణలో ఏపీ కృషి ప్రశంసనీయమని పేర్కొంది. ఈ నేపథ్యంలో, ఎయిడ్స్ మహమ్మారి కట్టడికి కృషి చేసిన ఏపీ శాక్స్ పీడీని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ప్రశంసించారు.

# ట్రంప్ సుంకాలపై కేంద్రం స్పందించాలి

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా రాహుల్ గాంధీ భారత్-చైనా సరిహద్దు వివాదాన్ని ప్రస్తావిస్తూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. చైనా మన దేశానికి చెందిన 4 వేల కిలోమీటర్లకు పైగా భూభాగాన్ని ఆక్రమించిందని, దీనిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బీజింగ్ ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిసిందని ఆయన అన్నారు. ఆక్రమిత భూభాగాన్ని త్వరగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయం అక్కడి రాయబారి ద్వారా వెలుగులోకి వచ్చిందని తెలిపారు.రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ ప్రతిస్పందించారు. ఏ ప్రభుత్వ హయాంలో చైనా ఈ ప్రాంతాన్ని ఆధీనంలోకి తీసుకుందో అందరికీ తెలుసని అన్నారు. డోక్లాం ఘటన జరుగుతున్న సమయంలో బీజింగ్ అధికారులతో కలిసి ఎవరు సూప్ తాగారో కూడా తెలుసని ఠాకూర్ విమర్శించారు. ఇలాంటి అంశాలను రాజకీయం చేయడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదని, గతంలో జరిగిన తప్పిదాలకు కాంగ్రెస్ సమాధానం చెప్పాలని నిలదీశారు.

# రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

**(మొదటి పేజి తరువాయి)**ఉభయ సభల్లో ఆమోదం పొందిన అనంతరం రాష్ట్రపతి సంతకంతో ఇది చట్టంగా మారనుంది. లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందడంపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంపై నిస్సిగ్గుగా దాడి జరిగిందని అభిప్రాయపడ్డారు. గురువారం రాజ్యసభలోకి వెళ్లే ముందు సోనియాగాంధీ మీడియాతో మాట్లాడారు. సమాజంలో శాశ్వత విభజనను తీసుకొచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని.. అందులో భాగంగానే వక్ఫ్ బిల్లును ఆమోదించినట్లు-గా వ్యాఖ్యానించారు. దిగువ సభలో బిల్లును బుల్డోజర్ చేశారని చెప్పారు. అలాగే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును కూడా రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేందుకే సభలోకి తీసుకొస్తున్నారని సోనియాగాంధీ ధ్వజమెత్తారు. మోడీ నిర్ణయాలు కారణంగా దేశం అగాధంలోకి నెట్టబడుతోందని.. ఈ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగం కాగితంపైనే ఉంటుంది.. అందుకే దాన్ని బుల్డోజర్ చేయడమే బీజేపీ లక్ష్యమని పేర్కొన్నారు. న్యాయం కోసం ఎంపీలంతా కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇక పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశమే ఇవ్వడం లేదని.. తరచుగా గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించింది. బుధవారం బిల్లుపై పార్లమెంట్‌లో వాడీవేడీగా చర్చ జరిగింది. దాదాపు 12 గంటల పాటు- అధికార-ప్రతిపక్ష సభ్యులు ప్రసంగించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత బిల్లు ఆమోదం కోసం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ఓటింగ్ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా ఓటింగ్ పడడంతో ఆమోదం పొందింది. బిల్లుకు అనుకూలంగా 282 మంది ఓటు- వేయగా.. 232 మంది సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. ఇక గురువారం ఈ బిల్లు రాజ్యసభకు రానుంది. ఇక్కడ కూడా దాదాపు 8 గంటల పాటు-చర్చ జరగనుంది. వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసేలా ఈ కొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈమేరకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లుప్రభుత్వ వర్గాలు చెప్పాయి. ఈ బిల్లును గతేడాది ఆగస్టులోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అప్పుడు దీనిపై విపక్షాల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- (జేపీసీ) పరిశీలనకు పంపింది. ఈ కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 4 ఏప్రిల్ 2025

## నంద్యాల మున్సిపాలిటీ

# కంప్యూటర్ ఆపరేటర్ల చేతుల్లో చిక్కుకున్నదా..!




- 30 శాఖలు లేవు కానీ...27 మంది కంప్యూటర్ ఆపరేటర్లు.
- రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా నంద్యాలలో.
- పేరుకే ఆపరేటర్లు... నేతలు,అధికారుల సేవల్లో తరిస్తున్నారు.
- కాంట్రాక్టర్ల పనులకు పైసలిస్తేనే పనిచేస్తున్న ఆపరేటర్లు.
- కర్నూల్ కార్పొరేషన్ లో 8 మంది మాత్రమే కానీనంద్యాలలో 27 మంది.
- కంప్యూటర్ ఆపరేటర్లు కదిలించే సత్తా,దమ్ము ఎవరికీ లేదా.?
- కంప్యూటర్ ఆపరేటర్ల వెనకుండి నడిపించే ఎవరు.?
- అందరికంటే కొందరికి జీతాలు,గీతాలు ఎక్కువే.
- మున్సిపల్ చరిత్ర కంప్యూటర్ ఆపరేటర్ల చేతుల్లో దాగి ఉందా.
- పంచపాండవుల ను కదిలిస్తే మున్సిపాలిటీ బాగుపడుతుంది.

### నంద్యాల మున్సిపాలిటీ లో కంప్యూటర్ ఆపరేటర్లదే హవా.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 03:**
రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీ,కార్పొరేషన్ ల కంటే నంద్యాల మున్సిపాలిటీ చరిత్ర సృష్టించడంలో రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తుంది.నంద్యాల మున్సిపాలిటీ ఇన్ని అవార్డులు సాధిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అవార్డులు ఎందుకు ఇవ్వడం లేదో అర్థం కానీ పరిస్థితి.అమరావతి కార్యాలయంలో కూడా ఇంత మంది ఆపరేటర్లు లేరని తెలుస్తోంది.కర్నూల్ కార్పొరేషన్ లో సైతం 8 మంది కంప్యూటర్ ఆపరేటర్లు మాత్రమే ఉన్నట్టు తెలుస్తోంది.నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో 30 శాఖలు కూడా లేవు కానీ 27 మంది కంప్యూటర్ ఆపరేటర్లు ఉండడం విశేషం.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నంద్యాల మున్సిపాలిటీలో ఇంత మంది ఆపరేటర్లు ఉండడంతో ముక్కున వేలువేసుకుంటున్నారు.మరో విశేషం ఏమంటే వీరిలో కొందరికి మాత్రమే స్పెషల్ జీతం ఇస్తున్నట్టు తెలుస్తోంది.అంతేనా సిబ్బంది,కాంట్రాక్టర్ల పనులు చేయాలంటే లంచం లేనిదే పనులు చేయరని తెలుస్తోంది.పోస్టింగ్,జీతాలు మాత్రం ఆపరేటర్లు అని ఉంటుంది.వారు మాత్రం నేతలు,అధికారుల పనుల్లో నిమగ్నం అవుతున్నారు.మున్సిపాలిటీలో కంప్యూటర్ ఆపరేటర్లు,అటెండర్ లను ప్రసన్నం చేసుకుంటే పనులు ఇట్టే పరిష్కారం అవుతాయి.2010 నుంచి కొందరు కంప్యూటర్ ఆపరేటర్లుగా చేస్తూ మున్సిపాలిటీ చరిత్రను గుప్పెట్లో పెట్టుకున్నారు.మున్సిపల్ చరిత్ర వారి చెప్పు చేతుల్లో ఉండడంతో కంప్యూటర్ ఆపరేటర్లు ను అధికారులు ప్రశ్నించే సాహసం చేయడం లేదు.పొరపాటున వారిపై ఎవరైనా అధికారులకు,నేతలకు పిర్యాదు చేస్తే వారితో మా కెందుకు అనడం విశేషం.కంప్యూటర్ ఆపరేటర్లు వెనుక బలమైన రాజకీయ శక్తి ఆడిస్తుందనీ తెలుస్తోంది.ఆ నాయకుని కి చెందిన ఆపరేటర్లు మాత్రమే పని చేయాలి ,గతంలో పని చేసిన కొందరు ఆపరేటర్లు ను వేరే ప్రాంతాలకు బదులిచేశారు.15 ఏళ్లుగా పాతుకుపోయిన ఆపరేటర్లు కదిలించే దమ్ము ఎవరికి లేదు.అందరికంటే కొందరికి జీతాలు,గీతాలు ఎక్కువే అని తెలుస్తోంది.మున్సిపల్ చరిత్ర కంప్యూటర్ ఆపరేటర్ల చేతుల్లో దాగి ఉండడంతో అధికారులు,నేతలు వారి జోలికి వస్తే మా ఉద్యోగాలకు ఎదురు పడుతుందని మౌనంగా ఉంటున్నారు.కంప్యూటర్ ఆపరేటర్లకు అనుకూలమైన వారికి మాత్రం క్షణాల్లో సమాచారం గుట్టుగా ఇచ్చి క్యాష్ చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రధానంగా పంచభూతాలు అని పిలవబడే కంప్యూటర్ ఆపరేటర్లు చెప్పిందే వేదం గా నడుస్తోంది.మరి కొందరు ప్రస్తుతం పని చేస్తున్న ఆపరేటర్లు మారిస్తే కొద్దిగైనా మున్సిపాలిటీ బాగుపడుతుందని పేర్కొంటున్నారు.నంద్యాల మున్సిపాలిటీలో 27 కంప్యూటర్లు లేవు కానీ 27 మంది కంప్యూటర్ ఆపరేటర్లు ఉన్నారంటే అర్థం చేసుకోండి.మున్సిపాలిటీకి ఇంత మంది అవసరమా.ఇక అవార్డులు ఎందుకు ఇవ్వాలంటే గతంలో తెలంగాణా అజెండా నంద్యాల కౌన్సిల్ లో పాస్ చేయడం,సంతలో పశువులుంకొన్నట్టు సభ్యులను కొనుగోలుచేశామని మాట్లాడడం,చైర్మెన్ కంట తడి పెట్టడం, ప్రోటోకాల్ పై కౌన్సిల్ సభ్యులతో వాగ్వివాదం, 60 అడుగుల రోడ్డ 30 అడుగులకు,40 అడుగుల రోడ్డును 60 అడుగులకు పెంచడం.పన్నుల వసూళ్లలో 5 వ స్థానం ఉన్న నంద్యాల 98 స్థానానికి దిగజారడం,ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు నిధులు తగ్గించడం,కౌన్సిల్ శాంతులు వాకవుట్ చేయడం,కౌన్సిల్ సభ్యులను లెక్క చేయకుండా మున్సిపల్ ఇంజనీర్ బయటికి వెళ్ళడం,నిన్న జరిగిన సమావేశంలో ఆ అధికారి రాకపోవడం,ఇలాంటి అధికారిని పై చర్యలు తీసుకోక పోవడం,కార్గిల్ యుద్ధవీరుడు అధికారుల నిర్లక్ష్యానికి మృతిచెందిన అధికారులపై చర్యలు లేకపోవడం, ఉరకుందా అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇంటిని పగల కొట్టడానికి వెళ్లడంతో ఏకంగా అధికారుల పేర్లు చెప్పి 10 లక్షలు లంచం ఇచ్చానని మీడియా ముందు మాట్లాడినా చర్యలు శూన్యం,సాక్షాత్తు మున్సిపల్ కమిషనర్ నా వద్ద లంచం తీసుకున్నాడని బహిరంగంగా ఓ బాధితుడు చెప్పడం,ఇద్దరు మధ్య గొడవ జరగడం కేసుకూడా పెట్టారు,అసలు కమిషనర్ ను నడిరోడ్డు లో కొట్టారని సిబ్బంది సంఘీభావంగా ధర్నా చేసిన విషయం తెలిసిందే.ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో విషయాలు ఉన్నా కనీసం ఇన్ని రికార్డ్స్ సృష్టించిన నంద్యాల మున్సిపాలిటీ అధికారులకు రాష్ట్ర స్థాయిలో అవార్డులు,సన్మానం చేయాల్సిందే. ఏదీ ఏమైనా కంప్యూటర్ ఆపరేటర్లు ను కదిలించే సత్తా,దమ్ము,ధైర్యం రాజకీయ నాయకులకు,అధికారులకు లేకపోవడం విశేషం.

---

# గచ్చీబౌలి భూములపై ప్రభుత్వానికి షాక్

### చెట్ల నరికివేతపై ధర్మాసనం సీరియస్ చట్టాన్ని ఎలా చేతుల్లోకి తీసుకుంటారు
### ఎలాంటి పనులు చేపట్టవద్దన్న సుప్రీం ధర్మాసనం



**న్యూఢిల్లీ,,ఏప్రిల్ 3 ఆంధ్ర ప్రగతి:**
కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. సుమోటాగా కేసు స్వీకరించిన ధర్మాసనం.. ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దంటూ స్టే విధించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై జస్టిస్ గవాయ్ ధర్మాసనం సీరియస్ అయ్యింది. మూడ్రోజుల వ్యవధిలో వంద ఎకరాల్లో చెట్లు కొట్టేయడం మామూలు విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. దీన్ని చాలా సీరియస్ అంశంగా పరిగణించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారంటూ తెలంగాణ ప్రభుత్వాన్ని జస్టిస్ గవాయ్ ధర్మాసనం ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని మండిపడింది. విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన మధ్యంతర నివేదికను ఉన్నత న్యాయస్థానం పరిశీలించింది. అలాగే మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలను సైతం జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు అమికస్ క్యూరీ పరమేశ్వర్ ఉంచగా.. వాటినీ పరిశీలించింది. కాగా, ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సుప్రీంకోర్టు ప్రతివాదిగా చేర్చింది. ఇంత అత్యవసరంగా భూముల్లో చెట్లు- తొలగించి పనులు చేపట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించింది. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం గత నెల 15న నియమించిన కమిటీలోని అధికారులు సైతం సమాధానం చెప్పాలని హుకుం జారీ చేసింది. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటు-ందని తెలిపింది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా.. చెట్లు కొట్టేసే ముందు సీఈసీ అనుమతి తీసుకున్నారా? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదికలోని ఫొటోలు చూసి అక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పింది. వందల కొద్దీ యంత్రాలు మోహరించాల్సిన అగత్యం ఏంటో అర్థం కావడం లేదని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం చేపట్టిన పనులపై స్టే విధించింది ఉన్నత న్యాయస్థానం. అయితే సుప్రీంకోర్టు తీర్పుపై హెచ్‌సీయూ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గాలంటూ డిమాండ్ చేస్తున్నారు. గో బ్యాక్ పోలీస్ అంటూ నినాదాలు చేస్తున్నారు. భారీ వర్షంలోనూ నిరసనలు తెలుపుతున్నారు. విద్యార్థుల నినాదాలతో యూనివర్శిటీ ప్రాంగణం దద్దరిల్లుతోంది.

# పీపీఎఫ్ ఖాతాదారులకు ప్రభుత్వం శుభవార్త

### ఇక ఉచితంగా నామినీ చేర్పులు,మార్పులు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 3 ఆంధ్ర ప్రగతి:**
ప్రావిడెంట్ ఫండ్ పీపీఎఫ్ ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పీపీఎఫ్ ఖాతాలో నామినీ పేరును అప్ డేట్ చేయడానికి లేదా జోడించడానికి ఇకపై ఎటువంటి ఫీజు ఉండదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పీపీఎఫ్ లో నామినీ మార్చుకునేందుకు ఇకపై ఛార్జీలుండవు అని దీనికి సంబంధించిన నోటిఫికేషన్ ను కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. ఖాతాలలో నామినీ వివరాలను సవరించడం కోసం ఆర్థిక సంస్థలు ఛార్జీలు విధిస్తున్నాయని ఇటీవల తమ దృష్టికి వచ్చిందని ఆర్థిక మంత్రి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రభుత్వ పొదుపు ప్రమోషన్ జనరల్ రూల్స్, 2018లో ఏప్రిల్ 2, 2025 నాటి గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అవసరమైన మార్పులు చేయబడ్డాయి, ఖాతాలకు నామినీల మార్పుపై ఛార్జీని తొలగించడం జరిగింది. గెజిట్ నోటిఫికేషన్ ద్వారా.. చిన్న పొదుపు పథకాలకు నామినేషన్ రద్దు లేదా మార్పు కోసం రూ. 50 రుసుము రద్దు చేయబడిందని నిర్మలా సీతారామన్ అన్నారు. పార్లమెంటు-లో ఆమోదించబడిన బ్యాంకింగ్ సవరణ బిల్లు 2025 నిబంధనల ప్రకారం, ఇప్పుడు బ్యాంకు ఖాతాదారుల డబ్బు, లాకర్ల చెల్లింపు కోసం నలుగురు వ్యక్తులను నామినీలుగా చేర్చుకోవడానికి అనుమతిస్తుందని ఆర్థిక మంత్రి అన్నారు.

# వివాహ వేడుకకు హాజరైన జగన్

### వైసీపీ నేత కోట్ల హర్షవర్ధన్ రెడ్డి కుమార్తె వివాహం
### కర్నూలులోని జీఆర్సీ కన్వెన్షన్ లో అట్టహాసంగా వివాహ వేడుక



**కర్నూలుఏప్రిల్ 3 ఆంధ్ర ప్రగతి:**
వైసీపీ అధినేత జగన్ వైసీపీ నేత కోట్ల హర్షవర్ధన్ రెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. నూతన వధూవరులు శ్రేయ, వివేకానందలను ఆశీర్వదించారు. కర్నూలులోని జీఆర్సీ కన్వెన్షన్ లో ఈ వివాహం జరిగింది. జగన్ రాక సందర్భంగా వైసీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. జై జగన్ నినాదాలో ఆ ప్రాంతం మారుమోగింది. తాడేపల్లి నుంచి హెలికాప్టర్ లో జగన్ కర్నూలుకు చేరుకున్నారు. వివాహం అనంతరం ఆయన తిరిగి తాడేపల్లికి బయల్దేరారు.

# తెలంగాణలో పలు జిల్లాకు ఆరెంజ్ అలర్ట్

**హైదరాబాద్,,ఏప్రిల్ 3 ఆంధ్ర ప్రగతి:**
:తెలంగాణలో పలు జిల్లాలో వాతావరణశాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆయా జిల్లాల్లో వడగండ్ల వర్షం కురిసే అవకాశముందని తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది ఇదిలావుంటే మధ్యాహ్నం భారీ వర్షంతో తడిసి ముద్దయిన నగరంలో సాయంత్రం 5.30 గంటలకు వర్షంమళ్లీ మొదలైంది. రెండు గంటల సమయంలో అరగంట పాటు పడి విధ్వంసం సృష్టించింది. అకాల వర్షాలు జనాన్ని అతలాకుతలం చేసింది. కొద్దిసేపు ఆగిన వర్షం మళ్లీ మొదలైంది. అప్పటికే హైదరాబాద్ రహదారులన్నీ జలమయమయ్యాయి. వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అనేక చోట్ల ట్రాఫిక్ స్థంభించిపోయింది. అత్యవసరమైతేనే తప్ప బయటకు రావద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. వాతావరణ శాఖ హెచ్చరించినట్లుగానే హైదరాబాద్ లోని అనేక ప్రాంతాల్లో వర్షం కురిసింది. అరగంట నుంచి కుండ పోత వర్షం పడి.. ఖైరతాబాద్ వద్ద ఓ భారీ వృక్షం కూలింది. ఛాదర్‌ఘాట్ వద్ద ట్రాఫిక్ నరకాన్ని చూపిస్తుంది. నగర వ్యాప్తంగా లోతట్టు- ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. అనేక చోట్ల డ్రైనేజీ నీరు ఉప్పొంగి రహదారులపై పొంగి పొరలుతూ దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు- ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ అధికారులు హెచ్చరించారు. మ్యాన్‌హోల్స్ మూతలను ఎవరూ తొందరపడి తెరవద్దంటూ అధికారులు ఆదేశించారు. పోలీసులు కూడా రోడ్లపైనే ఉండి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తున్నారు. రహదారులన్నీ చెరువులను తలపిస్తున్నాయి. హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్, మాదాపూర్, కొండాపూర్, కూకట్‌పల్లి, సరూర్ నగర్, దిల్‌సుఖ్ నగర్, ఎల్‌బి నగర్.,. ఇతర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు హెచ్చరిక జారీ చేశారు.

# పీఎం సూర్య ఘర్ పథకాన్ని

## సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోండి.

**వినియోగదారుల విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించండి**

**విద్యుత్ సబ్ స్టేషన్ల స్థల సేకరణ ప్రతిపాదనలు సిద్ధం చేయండి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 03:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించి ప్రజలలో అవగాహన తీసుకురావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విద్యుత్ అధికారులు, వెండర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పీఎం సూర్య ఘర్, కుసుమ్ పథక అమలుపై జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ వినియోగదారుల విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలలో అవగాహన తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు 87,632 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు సూర్య ఘర్ సోలార్ ప్యానల్ కనెక్షన్ల కోసం పేర్లు నమోదు చేయించుకున్నారన్నారు. పీఎం సూర్య ఘర్ సంబంధించి ప్రతి నియోజకవర్గంలో పదివేల ఇళ్లపై సోలార్ ఫలకలు ఏర్పాటు చేసేలా లక్ష్యాన్ని నిర్దేశించారని కేటాయించిన లక్ష్యాన్ని అధిగమించి లక్ష గృహాలకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికల సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఒక కిలో వాట్ యూనిట్ ఏర్పాటు చేసుకుంటే 30 వేలు, రెండు కిలో వాట్ లకు 60 వేలు, మూడు కిలోమీటర్ యూనిట్లకు 78 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. మిగిలిన మొత్తాన్ని బ్యాంకుల నుండి రుణం సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రతి ఇంటింటికి వెళ్లి వినియోగదారులకు వివరించేలా సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లను ఆదేశించాలని విద్యుత్ ఈఈ, డిఈలను కలెక్టర్ సూచించారు. సోలార్ ప్యానల్ నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్తును పవర్ గ్రిడ్ కు పంపించి గ్రిడ్ ద్వారా విద్యుత్ సరఫరా అందించే విషయాన్ని కూడ వినియోగదారులకు స్పష్టంగా అర్థమయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. మండలాలలో స్థానికంగా ఉన్న వెండర్లను గుర్తించి ఆయా ప్రాంతాలను కేటాయించాలని కలెక్టర్ సూచించారు. నమోదు చేసుకున్న వినియోగదారులకు ఆలస్యం లేకుండా త్వరితగతిన ఆమోదించి సోలార్ ప్యానల్ ఏర్పాటుకు వెండర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన ప్యానెల్ లను చెన్నై, బెంగళూరు, హైదరాబాదులో




నుండి ముందుగానే తెప్పించుకోవాలని వెండర్లకు కలెక్టర్ సూచించారు.పీఎం కుసుం పథకం కింద జిల్లాలో 130 విద్యుత్ సబ్ స్టేషనులకు అవసరమైన స్థలాల సేకరణకు ప్రతిపాదనలు ఇవ్వాలని కలెక్టర్ విద్యుత్ అధికారులను ఆదేశించారు. మిడుతూరు మండలం కడుమూరు గ్రామంలో 143 ఎకరాల స్థలాలను స్వాధీనం చేసుకోవాలన్నారు. అలాగే కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్లకు గుర్తించిన మూడువేల ఎకరాలను కూడా విద్యుత్ సబ్ స్టేషన్ల ఏర్పాటుకు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సుధాకర్ కుమార్, ఈఈ టెక్నికల్ నాగేశ్వరరావు, నంద్యాల ఈఈ శ్రీనివాసులరెడ్డి, డోను ఈ ఈ కమలాకర్ రావు, ఎల్డిఎం రవీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ విశ్వ హిందూ పరిషత్ విజయం.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 03:** విశ్వహిందూ పరిషత్ విశేష సంపర్క విభాగం ప్రతి సంవత్సరం పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో గౌరవ పార్లమెంట్ సభ్యులను కలిసి సమాజంలో సమస్యగా ఉన్నటువంటి రెండు మూడు అంశాలను ప్రస్తావించి వాటికి పరిష్కారం పార్లమెంటులో ఆలోచించమని కోరడం ఆనవాయితీ.గత సంవత్సరం డిసెంబర్ నెలలో విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ప్రతినిధి బృందం యర్రం విష్ణువర్ధన్ రెడ్డి , తూముకుంట ప్రతాపరెడ్డి , పోలేపల్లి సందీప్ ఎంపీ సంపర్క అభియాన్ లో



భాగంగా ఢిల్లీకి వెళ్లి మన రాష్ట్రానికి సంబంధించినటువంటి అన్ని రాజకీయ పార్టీల పార్లమెంట్ సభ్యులను మరియు రాజ్యసభ సభ్యులను కలిసి పార్లమెంటులో వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదాన్ని తెలుపమని కోరడం జరిగింది.తత్ఫలితంగానే నేడు వక్ఫ్ సవరణ చట్టము ఉభయ చట్టసభల్లో ఆమోదం పొందినదని....అన్ని వర్గాల వారికి మేలు చేకూరేలా , దేశభద్రతను దృష్టిలో ఉంచుకుని వక్ఫ్ చట్టాన్ని సవరణ చేయడం జరిగిందని విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యర్రం విష్ణువర్ధన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలియజేసారు.

## ఎంఎం సెల్ ఫోన్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 03:** నంద్యాల పట్టణం లోని శ్రీనివాస్ సెంటర్ నందుగల అభిరామ్ థియేటర్ వెనకాల సౌజన్య కాంప్లెక్స్ లో నూతనంగా షేక్ బాషా ఏర్పాటు చేసిన ఎంఎం సెల్ ఫోన్ సర్వీస్ సెంటర్ ను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఇక్కడ అన్ని రకాల మొబైల్ ఫోన్ లు తక్కువ ధరలకే రిపేరు చేయబడునని, నంద్యాలలో ఆటోమొబైల్ రంగంలో యువకులు ముందుకొచ్చి తమ ప్రతిభను చాటుకోవాలని వారికి కావలసిన సహాయ సహకారాలు తెలుగుదేశం ప్రభుత్వం చేస్తుందని గుర్తు చేశారు. అనంతరం నిర్వాహకులు షేక్ బాషా ను అభినందించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ టిడిపి అధ్యక్షులు మునియార్ ఖలీల్, సలాం భాష , మొహిద్దిన్ భాష , అబ్బాస్, అతావుల్లా , ఇసుక చాంద్, గుల్లి తదితరులు పాల్గొన్నారు.

# కౌలు చట్టంలో మార్పులు చేయండి.

**-కౌలు రైతులందరికీ ప్రభుత్వ పథకాలన్నీ వర్తింప చేయాలి. -కౌలు రైతు సంఘం డిమాండ్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 03:** ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా సమావేశం నంద్యాలలోని నరసింహయ్య భవన్లో మార్క్ అధ్యక్షతన జరిగినది. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరి బాబు ముఖ్యఅతిథిగా హాజరైనారు. సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది సంఖ్యలో ఉన్న కౌలు రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వ పాలకులు ఎవరు మారినా కౌలు రైతుల జీవితాల్లో మార్పు రావడంలేదని, ఎన్నికల సమయాల్లో కౌలు రైతుల గురించి గొప్పగా మాట్లాడడం తప్ప ఆచరణలో వారికి వరిగబెట్టిందేమీ లేదని అన్నారు. కౌలుదారుల గుర్తింపు కార్డులు ఇవ్వడం కోసం భూ యజమాని సంతకం కచ్చితంగాఅవసరం అని చట్టాలు చేయటం వల్ల కౌలు రైతులకు గుర్తింపు కార్డులు దక్కడం లేదని, వారికి ఎలాంటి ప్రభుత్వ పథకాలు నోచుకోవడం లేదని, అందువల్ల కౌలు చట్టంలో మార్పులు చేయాలని, గతంలో గ్రామ సభల ద్వారా కౌలు రైతులను గుర్తించే వారిని, వారికి గుర్తింపు కార్డులు ఇచ్చి, బ్యాంకు రుణాలు ఇచ్చేవారని, సబ్సిడీ విత్తనాలు ఎరువులు పంటల బీమా మొదలగు




ప్రభుత్వ సహాయం అందేవఅన్నారు. కానీ జగన్ మరియు చంద్రబాబు ఇరువురు అధికారంలోకి వచ్చినప్పటి నుండి భూ యజమాని సంతకం తో పాటు, 10 రూపాయల స్టాంపు కాగితం మీద అగ్రిమెంట్ కచ్చితంగా ఉండాలి అని నిబంధన పెట్టడం వల్ల సొంత భూమి కల రైతులు ఎవరు సంతకం పెట్టడం లేదని, ఫలితంగా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందడం లేదన్నారు. గుర్తింపు కార్డు లేదని నెపంతో ప్రభుత్వం ఎవరికి కూడా పంట రుణాలు, సబ్సిడీ విత్తనాలు ఎరువులు, రైతు భరోసా నిధులు, పంట నష్ట పరిహారం, బీమా పరిహారం ఇవ్వడం లేదన్నారు. చివరకు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలకి ఇచ్చే ఆర్థిక సహకారం కూడా అందడం లేదన్నారు. కావున ప్రభుత్వాలు ప్రస్తుత కౌలు చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు మాట్లాడుతూ రైతాంగం పండించిన అన్ని రకాల పంటలకు సకాలంలో మద్దతు ధరలు అమలు కాకపోవటంతో తీవ్రంగా నష్టపోతున్నారని, రైతులు ,కౌలు రైతులు సంయుక్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రణాళిక బద్ధంగా పోరాటాలు నిర్వహించాలని, తద్వారా రైతన్న అభివృద్ధి జరుగుతుందన్నారు. జిల్లాలోని దేవాలయ భూములు కౌలుకు తీసుకున్న వారందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రతి సంవత్సరం కాకుండా మూడు సంవత్సరాలకు ఒకసారి వేలం పాటలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సోమన్న గారు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు నరసింహులు, శ్రీనివాసరెడ్డి, రమేష్ రెడ్డి, ఏలియా, నాగేష్, వరాలు, పాములేటి తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలు..

# ఆందోళనలో రైతన్నలు

**ఆంధ్ర ప్రగతి మహానంది ఏప్రిల్ 03:** గురువారం సాయంత్రం వీచిన పెనుగాలుల వల్ల అప్పుల చిప్ప మిగిలింది. మహానంది మండలంలోని బొల్లవరం పరిధిలోని కేసి కెనాల్, బావుల కింద వేసిన వరి పంట నేలకు వరగడంతో అన్నదాత లు తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తుంది .20 రోజుల్లోపు పంట చేతికి వస్తుందని ఆశగా ఎదురు చూస్తున్న అన్నదాత ఆశలు ఆవిరి అయ్యాయి. కొన్ని పంట పొలాలు పాలు పోసుకునే దశలో ఉండగా మరికొన్ని కోత దశలో ఉన్నట్లు రైతులు పేర్కొన్నారు. కౌలుకు తీసుకున్న రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. గత ఖరీఫ్ సీజన్లో కూడా పెను గాలుల



వల్ల వరి పంట బండి ఆత్మకూరు, మహానంది మండలంలో దెబ్బతిన్న నేటికి కూడా రైతులకు ఎలాంటి నష్టపరిహారం అందలేదని రైతులు పేర్కొంటున్నారు. శుక్రవారం ఉదయానికి కానీ ఎంత పంట నష్టం జరిగింది అనేది తెలుస్తుందని రైతులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. ఈనెల 8న మహానంది మండల సర్వసభ్య సమావేశం జరగనుంది. గత రబీ సీజన్లో జరిగిన పంటల నష్టపరిహారానికి సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం రబీ సీజన్లో జరిగిన పంటల నష్టం తదితర అంశాలపై చర్చించి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు అనేది చర్చనీయంగా మారింది. మహానంది మండలంలోని వివిధ గ్రామాల్లో వేసిన పంటలు గురువారం వీచిన పెనుగాలుల వల్ల ఎంత నష్టం జరిగింది. అనేది శుక్రవారం ఉదయానికి బయటపడే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

# భారత క్రీడా కేంద్రానికి ఎంపికైన నంద్యాల టైక్వాండో క్రీడాకారులు

**-ఎంపికైన పవన్ తేజ, జంషీద్ హుస్సేన్ - అభినందించిన డాక్టర్ రవి కృష్ణ**

**నంద్యాల ఏప్రిల్ 3 ఆంధ్ర ప్రగతి:** భారత క్రీడల శాఖ (స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో కర్నూల్ లో ఉన్న టైక్వాండో కేంద్రానికి ఫిబ్రవరిలో జరిగిన ఎంపిక పోటీలలో నంద్యాలకు చెందిన పవన్ తేజ, జంషీద్ హుస్సేన్ టైక్వాండో క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ ప్రత్యేక కేంద్ర ప్రభుత్వ క్రీడా హాస్టల్లో సాధారణ చదువు కొనసాగేలా చూస్తూ, టైక్వాండలో జాతీయ స్థాయి కోచ్ తో శిక్షణ ఇప్పించడం జరుగుతుంది. ఉచితంగా వసతి, భోజన ఏర్పాట్లతో పాటు క్రీడా పోటీలలో పాల్గొనడానికి తీసుకువెళ్లడం, అవసరమైన క్రీడా పరికరాలు సమకూర్చడం కేంద్రమే చేస్తుంది.

ఈ ఇద్దరు క్రీడాకారులు టైక్వాండో మాస్టర్లు సుందర్ రాజు, మహబూబ్ భాష, ఉదయ్ కిరణ్ శిక్షణలో తర్ఫీదు పొందారు.ఈ సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నంద్యాల క్రీడా సమాఖ్య కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు,కర్నూలు జిల్లా మాజీ ఒలింపిక్ సంఘం చైర్మన్ డాక్టర్.రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులకు జ్ఞాపికలు అందించి అభినందించారు. కోచ్ లను శాలువతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల క్రీడాకారులు కేంద్ర క్రీడా పాఠశాలకు ఎంపిక కావడం గర్వకారణం అన్నారు.క్రీడాకారులు క్రమశిక్షణతో క్రీడా పాఠశాలలో నిరంతర సాధన ద్వారా కృషి చేస్తే జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ కార్యదర్శి శిరిగిరి రమేష్, నంద్యాల జిల్లా పారా ఒలింపిక్ సంఘం కార్యదర్శి ఎంపి వి రమణయ్య, వెలుగోడు మాజీ జెడ్పిటిసి చింతమాని లాలిస్వామి, కోచ్ లు మహబూబ్ బాషా, ఉదయ్ కిరణ్, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు చంద్రమోహన్,ఇమ్మడి రామకృష్ణుడు, లెక్చరర్ సురేష్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు సుంకయ్య తదితరులు పాల్గొన్నారు.



**టైక్వాండో క్రీడాకారులను అభినందిస్తున్న డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ సభ్యులు.**

## బాల అకాడమీ పాఠశాల లో ఘనంగా జరిగిన గ్రాడ్యుయేషన్ డే.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 03: నంద్యాల పట్టణంలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో చిన్నారులకు గురువారము గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్




శ్రీమతి మాధవీలత మాట్లాడుతూ విద్య యొక్క ప్రాముఖ్యతను ఈ సమాజంలో విద్యకున్న గౌరవము విశిష్టతను గురించి మరియు క్రమశిక్షణ గురించి సమయపాలన గురించి చిన్నారులకు అర్థమయ్యే విధంగా తెలియజేశారు చిన్నారులందరు బాగా చదువుకొని ఉన్నతమైన స్థానంలో ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారుల తమదైన శైలిలో తమ ప్రతిభను కనపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం .జి .వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరూ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం 4 ఏప్రిల్ 2025

# జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి.

## -నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 03:
గ్రామీణ , పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ , యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో ఏప్రిల్ 10 వ తేదీ బొమ్మల సత్రం గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ నందు జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు.
ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి , ప్లేస్మెంట్ ఆఫీసర్ సుబ్బన్న , స్కిల్ హబ్ కోఆర్డినేటర్ మస్తాన్ వలి , టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, 36వ వార్డు టిడిపి ఇంచార్జ్ మారుతి , హుస్సేన్ తో కలిసి నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి


ఎన్ఎండి ఫిరోజ్ పోస్టర్లను రిలీజ్ చేశారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గ మరియు చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు . 14 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొనబోతున్నాయని, దాదాపు 589 ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్ మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు . 20 లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేదే తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు. ఈ ఆశయానికి అనుగుణంగా మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. అలాగే నాకు తెలిసిన హైదరాబాద్ కంపెనీస్ కూడా నంద్యాలకు తీసుకుని వచ్చి జాబ్ మేళా నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఉద్యోగాలు ఉపాధి కల్పనలో మోడీ ప్రభుత్వం విఫలం.

## -ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పించాలి.

### -డోన్ సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల లోగో విడుదల చేసిన.ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు.




ఆంధ్ర ప్రగతి డోన్ ఏప్రిల్ 03:
డోన్ సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల లోగో విడుదల కార్యక్రమంలో నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ సమగ్ర యువజన విధానం అమలు కాకపోవడంతో రోజురోజుకు దేశంలో నిరుద్యోగ పెరుగుతుందని దీని నిర్మూలన కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.గురువారం డోన్ నక్కీ రామన్న భవనం నందు అఖిల భారత యువజన సమాఖ్య 17 వ జాతీయ మహాసభల లోగో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ హామీ అమలు కాకపోవడం వల్ల దేశంలో నిరుద్యోగం పెరుగుతున్న మత రాజకీయాల తప్ప దేశంలో యువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పన పై బిజెపి ప్రభుత్వం ఆలోచించడం లేదని విమర్శించారు.ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటీకరణ చేస్తున్నారని దీనివల్ల ఉపాధి ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు లేక వలస వెళుతున్నారని, నిరుద్యోగులు ఆదుకొని ఎందుకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ద్వారా దేశంలో యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కరణ చేస్తూ రోజురోజుకీ ప్రైవేటీకరణ పెరుగుతున్న నేపథంలో ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. మోడీ ప్రభుత్వం హిందూ ముస్లింల మధ్య మత ఘర్షణలు, రాజకీయ లబ్ధి కోసం నేటి వరకు కొనసాగాయని నేడు మాత్రం ముస్లింలకు అనుకూలంగా రంజాన్ సందర్భంగా 32 లక్షల మంది కుటుంబాలకు రంజాన్ తోఫా అందించడం అభినందించిన విషయమే అని, ఇలాగే ఎప్పటికీ మతాల ఘర్షణ కాకుండా మతసామరస్యం కోసం బిజెపి అనుబంధ సంస్థలు కృషి చేయాలని కోరారు.యువత హక్కులు యువత మార్పు లక్ష్యంగా ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు మే 15 నుండి 18 తేదీ వరకు తిరుపతి నగరంలో నిర్వహించడం జరుగుతుందని దేశవ్యాప్తంగా 1000 మంది ప్రతినిధులు పాల్గొంటారని, మే 15న చలో తిరుపతి వేలాది మంది నిరుద్యోగులతో ప్రదర్శన బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు.యువత విద్య , వైద్య ఉపాధి హక్కుల సాధన కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలనే వారు పిలుపునిచ్చారు.రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు అధికారులకు వచ్చిన పది నెలలవుతున్నప్పటికీ ఉద్యోగాల నోటిఫికేషన్లు ఎందుకు విడుదల చేయడం లేదు ప్రశ్నించారు. రాష్ట్రంలో నూతన పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే రాయలసీమ జిల్లాల నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని యువత హక్కుల తో పాటు ప్రజా సమస్యలపై నిరంతర ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. అధికారంకు వచ్చిన వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేస్తావన్న కూటమి ప్రభుత్వం హామీలు అమలు కాకపోవడంతో నిరుద్యోగులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని వారు ఆరోపించారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగులపై శ్వేత పత్రం విడుదల చేయాలని ఉద్యోగాల భర్తకి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేసి ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# ప్రైవేటు ఉపాధ్యాయులకు 12 నెలల వేతనం ఇవ్వాలి.

## -పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి.రఫీ.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 03:**
రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు విద్యా సంస్థలలో పని చేస్తున్న అధ్యాపకులకు 12 నెలల వేతనం చెల్లించాలని పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి.రఫీ తెలిపారు. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు,కార్పొరేటు విద్యా సంస్థల యాజమాన్యాలు అందులో పని చేస్తున్న అధ్యాపకులతో వెట్టిచాకిరి చేస్తించుకుంటున్నారని అన్నారు.శ్రమకు తగ్గ వేతనం లేక ప్రైవేటు ఉపాధ్యాయులు సతమతం అవుతున్నారని అన్నారు.యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద సంవత్సరానికి ఫీజులు వసూలు చేస్తూ ఉపాధ్యాయులకు మాత్రం 10 నెలల వేతనం ఇచ్చి సరిపెడులుతున్నారని.పాఠశాలలు,కళాశాలల విద్యార్థులకు ర్యాంకులు రావాలన్న,స్కూల్స్,కాలేజీలలో అడ్మిషన్ లు పెరగాలన్న కీలక భూమిక అందులో పని చేస్తున్న సిబ్బందిదే అన్నారు.కనీస సౌకర్యాలకు నోచుకోని జీవితాలు ప్రైవేటు విద్యాసంస్థల పనిచేస్తున్న ఉపాధ్యాయులు ది అన్నారు. కనీసం పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం అంటివి ఏవి లేకుండా ఉద్యోగ భద్రత కూడా లేకుండా సంవత్సరాల తరబడి పాఠశాల అభివృద్ధి కోసం పనిచేస్తూ ఉన్న వాళ్లకు గుర్తింపు లేదన్నారు. ప్రభుత్వాలు సైతం ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన వారిని ఎక్కడ పట్టించుకునే దాఖలాలు లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వమైన ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యల ఆలకించి వారికి తగిన గుర్తింపు ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

# కామ్రేడ్ సుగుణమ్మ గారి ఆశయాలను సాధిస్తాం.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 03: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు. పూర్వఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి. మహిళ ఉద్యమ నాయకురాలు కామ్రేడ్ ఎస్ సుగుణమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల లేసి నివాళు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న. ఏఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు. భూమిని.శ్రీనివాసులు డి. శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నంద్యాల పట్టణ కన్వీనర్ పి.సుశీలమ్మ ఏఐటియుసి నాయకులు బాల వెంకటేశ్వర్లు పుల్లయ్య అమీర్. సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ సుగుణమ్మ గారు అంగనవాడి వర్కర్ల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు చేసిన ఘనత ఆమెకు దక్కుతుందని కొనియాడారు. జిల్లా విభజన అనంతరం నంద్యాల జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలుగా. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శిగా అంగనవాడి వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సుగుణమ్మ మహిళల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వ పోలీస్ అధికారులతో మమేకమై మహిళలకు అండగా నిలిచే నాయకురాలు కామ్రేడ్స్ సుగుణమ్మగారిని ఉద్యోగ నిర్వహణలోఉండగా ఆకస్మికంగా అనారోగ్యానికి గురై మరణించడం జరిగిందని ఆమె ఆశయాలు కొనసాగించేందుకు నేటితరం మహిళలు యువత ముందుకు కదలాలని పై నాయకులు పిలుపునిచ్చారు.

# రూ.859 కోట్ల రూపాయల దుర్వినియోగం

## రెండోరోజూ విచారణకు విజయకుమార్ రెడ్డి

**గుంటూరు,ఏప్రిల్ 3 ఆంధ్ర ప్రగతి:**
ఏపీ సమాచార శాఖ మాజీ కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి వరుసగా రెండో రోజు ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఏసీబీ ఇచ్చిన నోటీసుల మేరకు బుధవారం గుంటూరులోని ఏసీబీ రిజనల్ కార్యాలయానికి విచారణకు వచ్చారు. దాదాపు ఎనిమిది గంటల పాటు ఏసీబీ విచారణ కొనసాగింది. అయితే నిన్నటి విచారణకు విజయ్కు మార్ రెడ్డి సహకరించలేదని అధికారులు చెబుతున్నారు. దీంతో గురువారం మరోసారి విచారణకు పిలిచారు. ఉదయం 10:30 గంటల తర్వాత రెండో రోజు విచారణకు విజయ్ కుమార్ హాజరయ్యారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సమాచార శాఖ కమిషనర్గా పనిచేసి విజయ్ కుమార్ రెడ్డి.. మొత్తం రూ.859 కోట్ల రూపాయలను ప్రభుత్వ ప్రకటన రూపంలో ఖర్చు చేయగా.. వాటిలో 50 శాతం వరకు కేవలం సాక్షి పత్రిక, సాక్షి మీడియాకు మాత్రమే కేటాయించారు. అంతే కాకుండా మిగిలిన 50 శాతం కూడా అత్యధిక శాతం వైసీపీకి అనుకూలంగా పనిచేసే మీడియా సంస్థలకే



కట్టబెట్టారు. ఈ కేసులోనే విజయ్కుమార్ను ఏసీబీ విచారిస్తోంది. 2019 – 24 మధ్యకాలంలో 859 కోట్ల రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేసినట్టు– విజిలెన్స్ నివేదిక ఇచ్చింది. విజిలెన్స్ నివేదిక ఆధారంగా కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు.. అప్పటి ఐ అండ్ పీఆర్ సమాచార కమిషనర్ విజయ్ కుమార్ నోటీసులు ఇచ్చారు.ఎవరి ప్రోద్భలంతో చేశారు.. ఎందుకు చేశారు అనే దాన్ని ఏసీబీ కూపీ లాగుతోంది. ఈ వ్యవహారానికి సంబంధించి విజయ్ కుమార్ను కొన్ని ప్రశ్నలు అడుగగా.. ఆయన మౌనం దాల్చినట్లు తెలుస్తోంది. ఎలాంటి సమాధానం చెప్పకుండా ఉండటంతో గత ప్రభుత్వంలో సాక్షి మీడియాకు, వైసీపీ అనుకూల మీడియాకు ఇచ్చిన ప్రభుత్వ ప్రకటనల రికార్డులను కూడా ఆయన ముందు ఉంచి ప్రశ్నించారు. అయినప్పటికీ విజయ్ కుమార్ ఎలాంటి సమాధానాలు ఇవ్వనట్లు తెలుస్తోంది. దీంతో ఈరోజు మరోసారి విచారణకు రావాల్సిందిగా విజయ్ కుమార్కు ఏసీబీ అధికారులు చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఉదయం విచారణ నిమిత్తం ఏసీబీ ఆఫీసుకు వచ్చారు. ఎవరి ప్రోద్భలంతో, ఎవరు ఆదేశాల మేరకు ప్రభుత్వ ధనాన్ని దాదాదత్తం చేశారని విజయ్ కుమార్ను ప్రశ్నించి.. ఆయన నుంచి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేయనున్నారు. అయితే ఏసీబీ అడిగిన ప్రశ్నలకు విజయ్ కుమార్ ఎంత మేరకు సమాధానాలు ఇస్తారో వేచి చూడాలి.

# వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు రాజ్యాంగనికి వ్యతిరేకం.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 03:**వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ వ్యతిరేకమని సిపిఐ(ఎం ఎల్) లిబరేషన్ పార్టీ నాయకులు తెలిపారు. స్థానిక కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..దేశంలోని ముస్లింలను లక్ష్యంగా చేసుకొని బిజెపి ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును ఏకపక్షంగా తీసుకువచ్చిందని ఈ బిల్లు ద్వారా ప్రభుత్వమే వక్ఫ్ బోర్డు కు సంబంధించిన ఆస్తులను ఆక్రమించుకోవాలని చూస్తుందని ప్రతిపక్ష సభ్యులందరూ అసమ్మతి నోట్ పంపినప్పటికీ, జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఇటీవల బిల్లును ఆమోదించి నేడు చట్టసభల్లో కూడా ఆమోదం పొందిందడం ముమ్మాటికి రాజ్యాంగ వ్యతిరేకమని..ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14,15,25,26 రాజ్యాంగ స్ఫూర్తికి ఈ బిల్లు పడుతుందని నేటి బుల్డోజర్ రాజ్ లాగానే, వక్ఫ్ సవరణ బిల్లును మనపై రుద్దుతున్నారని ఆయన విమర్శించారు. వక్ఫ్ సవరణ బిల్లును గట్టిగా వ్యతిరేకిస్తుందని. వక్ఫ్ సవరణ బిల్లు ఒక సమాజాన్ని, అంటే ముస్లిం సమాజాన్ని లక్ష్యంగా చేసుకునే లక్ష్యంతో ఉంది. వక్ఫ్ బోర్డు కింద ఉన్న భూమి ఖచ్చితంగా ముస్లిం సమాజం యొక్క సామూహిక దాతృత్వం మరియు సంక్షేమ సాధనతో ముడిపడి ఉంది. అయితే,ప్రస్తుత ఫాసిస్ట్ పాలన ప్రతి వర్గాన్ని విడిగా లక్ష్యంగా చేసుకుంటుందని. విభజించు పాలించు అనే విధానంతో రైతులు, గిరిజనులు, దళితులు, ముస్లింలు, ఆదివాసీలు, మహిళలు మరియు అణగారిన ప్రజల హక్కులను కాలరాస్తుందని మన రాజ్యాంగ మరియు పౌర హక్కులను కాపాడుకోవడంలో మనం ఒకరితో ఒకరు కలిసి నిలబడాలని తెలిపారు. కావున రాజ్యాంగ వ్యతిరేకంమైన ఈ వక్ఫ్ బోర్డ్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మీ సమావేశంలో సిపిఎంఎల్ పార్టీ జిల్లా నాయకులు ఎస్ బి బి. లక్ష్మీదేవి వేల్పుల ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

# కాకాణికి హైకోర్టులో ఎదురుదెబ్బ

## చర్యలు తీసుకోకుండా అడ్డుకోలేమన్న కోర్టు

**అమరావతి,ఏప్రిల్ 3 ఆంధ్ర ప్రగతి:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి హైకోర్టులో మరోసారి ఎదురుదెబ్బ తగిలింది.. కాకాణిపై తొందరపాటు– చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయలేమని పేర్కొంది హైకోర్టు.. కాకాణి ముందస్తు బెయిల్, క్వాష్ పిటిషన్లు విచారించిన ఏపీ హైకోర్టు .. తెల్లారాయి అక్రమ రవాణాకి సహకరిచటంతో పాటు ఎస్సీ ఎస్టీ కేసును కాకాణిపై పొదలకూరు పోలీసులు నమోదు చేశారు.. అయితే, కాకాణి పిటిషన్ కు విచారణ అర్హత లేదని వాదించారు అడ్వొకట్ జనరల్.. ఎస్సీ ఎస్టీ కేసులో మొదట స్పెషల్ కోర్టు కి వెళ్ళాలన్న ఏజీ.. కాకాణి నేరుగా హైకోర్టులో పిటిషన్ వేశారని.. ఆ పిటిషన్ కు విచారణ అర్హత లేదని వాదించారు.. మొదట స్పెషల్ కోర్టు రిజెక్ట్ లేదా రిటర్న్ చేస్తే మాత్రమే హైకోర్టులో పిటిషన్ వేయాలి అంటు–ంది ప్రభుత్వం.. గతంలో పలు కోర్టులు ఇచ్చిన జడ్జిమెంట్ లు ఈ సందర్భంగా ఏజీ ఉదాహరించారు..అయితే, స్పెషల్ కోర్టులకు వెళ్లకుండా నేరుగా హైకోర్టులో పిటిషన్ వేసే వెసులుబాటు– ఉందని కోర్టుకి తెలిపారు కాకాణి.. సెక్షన్ 18 కేసులో నమోదు చేశారని అది ఉంటే సెక్షన్ 14 అప్లికబుల్ కాదని కోర్టుకు తెలిపారు కాకాణి లాయర్.. ఈ కేసు విషయంలో స్పెషల్ కోర్టు పరిధి కంటే హై కోర్టుకి పరిధి, పవర్ ఎక్కువ ఉన్నాయన్న కాకాణి తరఫు లాయర్ వాధించారు.. కొన్ని కేసుల్లో సుప్రీం కోర్టు మధ్యంతర ఉత్తర్వులు కూడా ఇచ్చినట్టు– కోర్టు దృష్టికి తెచ్చారు.. పిటిషన్ విచారణ అర్హత తర్వాత మెరిట్స్ మీద విచారణ చేస్తామన్న కోర్టు.. తెల్లారాయి అక్రమ మైనింగ్ ప్రభుత్వానికి చెందిన 32 ఎకరాల్లో వేరే వ్యక్తులు చేస్తున్నారని, దానికి కాకాణికి సంబంధం లేదన్నారు.. 2016లో లీజు సమయం



ముగిసిందని అప్పటి నుంచి ఇది జరుగుతున్నట్టు కోర్టు దృష్టికి తెచ్చిన లాయర్.. అయితే, అప్పటి నుంచి మైనింగ్ అధికారులు చర్యలు తీసుకోలేదా? అని హైకోర్టు ప్రశ్నించింది.. స్థానికంగా నివసిస్తున్న వారిపై కులం పేరుతో తిట్టారనేది కేవలం ఆరోపణ మాత్రమే అని పేర్కొన్నారు.. ఇక, తదుపరి విచారణ రేపటికి వాయిదా వేసిన ఏపీ హైకోర్టు.. ఈలోపు తొందరపాటు– చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కాకాణి లాయర్ కోరగా నిరాకరించింది.

## శక్తి యాప్ పై విస్తృత అవగాహన కార్యక్రమాలు.

### -చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం.






ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ ఏప్రిల్ 03:నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నేడు చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో మరియు వివిధ కళాశాలలో నంద్యాల పోలీస్ అధికారులు వారి సిబ్బంది సహాయంతో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు విద్యార్థినే విద్యార్థులతో మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో మహిళలపై జరిగే నేరాలు, ఈవ్ టీజింగ్ మరియు రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కొరకు తీసుకొని వచ్చిన శక్తి యాప్ ను ప్రతి ఒక్కరు డౌన్లోడ్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మహిళలు ఏదైనా ప్రమాదంలో ఉన్నప్పుడు తక్షణ సహాయం అందించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ యాప్ వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది. అంతేకాకుండా సైబర్ క్రైమ్ నేరాల బారిన పడకుండా తమ్మును తాము ఎలా రక్షించుకోవాలో ఒకవేళ ఎవరైనా సైబర్ నేరకాల చేతిలో పడి మోసపోతే వెంటనే 1930 నంబర్లకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చునని తెలియజేశారు.అనుమానాస్పద వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్లు, సోషల్ మీడియా మోసాలు గురించి అవగాహన కల్పించారు.సైబర్ మోసాల బారిన పడకుండా ఉండాలంటే మీ వ్యక్తిగత సమాచారం ఎవరితోను పంచుకోరాదని బ్యాంక్ లావాదేవీలకు సంబంధించిన విషయాలు ఓటిపి తదితర వాటిని ఎవరికి షేర్ చేయరాదని తెలియజేశారు.

## నల్లమల అరణ్యంలో జాతీయ రహదారి పనులు వేగవంతం చేయండి.

### -కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కోరిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఏప్రిల్ 03:** కర్నూలు నుండి రాజధాని అమరావతికి చేరుకునేందుకు కీలకమైన కర్నూలు - దోర్నాల 131 కిలోమీటర్ల దూరం 340 సి జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరణ చేసి పనులు జరుగుతున్నాయని, శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు నుంచి ప్రకాశం జిల్లా దోర్నాల మధ్యలోని నల్లమల అరణ్యం లో ఘాట్ రోడ్డు నిర్మాణం పనులు కూడా వేగవంతం చేయాలని కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరిని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.గురువారం ఢిల్లీలోని జాతీయ రహదారుల కేంద్ర మంత్రి కార్యాలయంలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి నంద్యాల జిల్లా లో నిర్మాణంలో ఉన్న, నిర్మాణం చేయాల్చిన జాతీయ రహదారుల వల్ల రైతులు, సమీప గ్రామాల ప్రజలకు ఎదుర్కొంటున్న సమస్యలు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. నందికొట్కూరు, శ్రీశైలం నియోజకవర్గం మండలంలో 340 C కర్నూలు దొర్నాల హైవేల కూడలిలో ఉన్న అండర్పాస్‌లు, క్రాసింగ్‌లు నిర్మించాలని కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు.

## ప్రభుత్వ కనీస మద్దత్తు ధరకు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు.

### -జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్



**ఆంధ్ర ప్రగతి నంద్యాల,ఏప్రిల్ 03:** ప్రస్తుతము జొన్నలు కనీస మద్దత్తు ధర క్వింటాలుకి రూ.3,371/- రైతులందరు జొన్నలను పౌర సరఫరాల సంస్థ ద్వార ప్రభుత్వ కనీస మద్దత్తు ధరకు విక్రయించాలన్నారు. 01.04.2025 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఇచ్చిన సర్క్యులర్ ఆదేశాల ప్రకారం నంద్యాల జిల్లాలో పండించిన జొన్నలు అయిన హైబ్రిడ్ రకము అయిన (సి 43/మహేంద్ర రకము), జొన్నలను ప్రభుత్వ కనీస మద్దతు ధరకు రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయుటకు ఆదేశాలు జారీ చేయడం జరిగినదన్నారు. రైతులందరు తమ సమీప రైతు సేవా కేంద్రాల నందు ఈ క్రాప్ మరియు ఈ కేవైసీ తో పాటు తమ పేర్లను నమోదు చేయించుకావాలన్నారు.. e-crop మరియు e-kyc తో పాటు తమ పేర్లను నమోదు చేయించుకున్న రైతులు మాత్రమే కొనుగోలుకు అర్హులనీ తెలిపారు. జిల్లాలోని రైతు లందరికీ తెలియచేయడం ఏమనగా, రైతులు తాము పండించిన జొన్నలను ప్రభుత్వం నిర్ణయించినటువంటి కనీస మద్ధతు ధర క్వింటా కు రూ.3,371/- చొప్పున ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలకు లోబడి కొనుగోలు జరపాలన్నారు. హమాలీలను రైతులే ఏర్పాటు చేసుకుంటే హమాలీ ఖర్చులను ప్రభుత్వమే అదనంగా ఇస్తుందన్నారు. గోనే సంచులను మరియు జొన్నలను రవాణా చేయుటకు గల రవాణా ఖర్చులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ భరిస్తుందన్నారు. కొనుగోలు చేసిన వెంటేనే ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర మొత్తాన్ని రైతుల బ్యాంక్ ఖాతాలో నేరుగా జమచేయడం జరుగుతుందన్నారు. కావున ఈ అవకాశాన్ని జిల్లాలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవలసినదిగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్ తెలిపారు.

## మాజీ కౌన్సిలర్ శివశంకర్ యాదవ్ ని పరామర్శించిన ఎన్ఎండి ఫిరోజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 03: నంద్యాల పట్టణంలోని నూనెపల్లె లో నివాసం ఉంటున్న మాజీ కౌన్సిలర్ శివశంకర్ యాదవ్ ను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పరామర్శించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత పది రోజుల కిందట వైయస్సార్ నగర్ లో ప్రమాదవశాత్తు కిందపడి చేయి ఫ్రాక్చర్ కావడంతో ఈ విషయం తెలుసుకున్న ఎన్ఎండి ఫిరోజ్ ఈరోజు వారి ఇంటికి వెళ్లి శివశంకర్ యాదవ్ ని పరామర్శించి వారు త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు జిల్లెల్ల శ్రీరాములు, ఏవిఆర్ ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు అజ్మీర్, మంజుల సుబ్బరాయుడు, వడ్డే జనార్ధన్ , కామిని మల్లికార్జున, గుద్దేటి వెంకటేశ్వర్లు , జెపి, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మానసిక వైకల్యం తొలగించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం.

### -ప్రత్యేక శిక్షణతో ఆటిజం గల పిల్లలలో విశేష పురోగతి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 03:** ఆటిజం (సాధారణ పిల్లలలా లేకపోవడం) , మోటార్ స్కిల్స్ అలశ్యం వంటి సమస్యలు వున్న పిల్లలు డిఐసి సెంటర్ ద్వారా సాధారణ జీవితానికి చేరుకోని శారీరక, మానసికంగా అభివృద్ధి చెందుతున్నారు. జిల్లా కలెక్టర్ శ్రీమతి జి రాజకుమారి గురువారం నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఆటిజం సెంటర్ ను సందర్శించి పిల్లల ఎదుగుదల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఆటిజం సంబంధిత వైకల్యాలపై ప్రత్యేక శిక్షణ, సరైన మార్గదర్శకత్వం ఉంటే ఈ పిల్లలు సాధారణ జీవనానికి దగ్గర అయ్యే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను అమలు చేస్తుందని, ఆటిజం కలిగిన పిల్లలకు స్పీచ్ తెరపి, బిహేవియర్ మోడిఫికేషన్, ఫిజియోథెరపీ వంటి సేవలను అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. డిఐసి సెంటర్ ద్వారా శిక్షణ పొందుతూ శారీరిక, మానసికంగా అభివృద్ధి చెందుతున్నారు. ప్రత్యేక శిక్షణ, స్పీచ్ థెరపీ, బిహేవియర్ మోడిఫికేషన్, ఫిజియోథెరపీ వంటి విధానాల ద్వారా వీరు సామాజికంగా మేలిమి మార్పులు సాధించారు. ఈ కేంద్రంలో శిక్షణ పొందిన చాలా మంది పిల్లలు స్కూల్‌కు వెళ్ళే స్థాయికి చేరుకోవడం, స్వతంత్ర జీవన నైపుణ్యాలు మెరుగుపరుచుకోవడం, ఇతరులతో మెలగడం వంటి అనేక అంశాలలో పురోగతి సాధించారు. డిసిఐ సెంటర్ లో అందిస్తున్న సేవల వల్ల ఈ ప్రత్యేక అవసరాలున్న పిల్లలు విశ్వాసంతో ముందుకు సాగుతున్నారని క్రింద పేర్కొన్న విజయ గాథలు నిరూపిస్తున్నాయి.

**1)హర్షాన్ - ఆటిజం పై విజయం**

**ముందుగా ఉన్న సమస్యలు:**

ఐ కాంటాక్ట్ లేకపోవడంపేరు పెట్టి పిలిస్తే స్పందించకపోవడం
తనలో తాను మాట్లాడుకోవడం, ఎక్కువగా ఏడ్చుడు.
ప్రస్తుతం పేరు పిలిస్తే స్పందిస్తున్నాడు
కొంతవరకు మాటలు మాట్లాడుతున్నాడు
ఇతరులతో కలిసే అలవాటు పెంచుకున్నాడు కొన్ని బాడీ పార్ట్స్ గుర్తించడం, ఇంట్లో చిన్న పనులు చేయడం నేర్చుకున్నాడు

**2)విహాన్** - స్కూల్ కి వెళ్ళే స్థాయికి చేరిన బాలుడు
పదేపదే ఒకే పదాలను పలుకుతుండేవాడు
ఇతరులతో కమ్యూనికేషన్ లో సమస్య
టాయిలెట్ శుభ్రత అలవాటు లేకపోవడం
స్కూల్ కి వెళ్ళడం ప్రారంభించాడు
అక్షరాలు రాయడం, చిన్న మాటలు మాట్లాడడం నేర్చుకున్నాడు తనే స్వతంత్రంగా బట్టలు మార్చుకోవడం, టాయిలెట్ అలవాటు చేసుకోవడం సాధ్యమైంది.

**3)తంజీల్**
**- ఏడి హెచ్డి %డ% మోటార్ స్కిల్స్ అభివృద్ధి**
మోటార్ స్కిల్స్ లో ఆలస్యం
టాయిలెట్ కూర్చొని చేయలేకపోవడం
ఎక్కువగా ఏడ్చడం, ఇతరులతో కలవకపోవడం
స్కూల్ కి వెళ్ళడం ప్రారంభించాడు
ఇతర పిల్లలతో కలిసిపోవడం, అక్షరాలు రాయడం ప్రారంభించాడు స్వతంత్రంగా టాయిలెట్ అలవాటు చేసుకున్నాడు.

నంద్యాల జిల్లాలో 3.16 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ జరుగుతుందని, ఇందుకు ప్రతి నెలా ?93 కోట్లు వెచ్చిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.
వృద్ధాప్య, వితంతు పెన్షన్ %- ?4,000 %విభిన్న ప్రతిభావంతులకు పెన్షన్ %- ?6,000 % మెడికల్ పెన్షన్ (డయాలసిస్, మంచం మీద ఉన్నవారు) %- ?10,000 - ?15,000 %జిల్లాలో 25,000 మంది విభిన్న ప్రతిభావంతులకు పెన్షన్ అందుతున్నట్లు ఆమె తెలిపారు. పెన్షన్ దారుల రీ-వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతుందని, ప్రతి రోజూ 300 మందిని వెరిఫై చేసి డేటా అప్లోడ్ చేస్తామని వివరించారు. ఎండ తీవ్రత పెరిగిన దృష్ట్యా, రీ-వెరిఫికేషన్ కోసం వచ్చే వారికి తాగునీరు, చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

## వక్ఫ్ బోర్డు బిల్లు ఆమోదం పై మంత్రి ఫారుక్ కు సూచనలు చేసిన తులసి రెడ్డి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 03:** దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన వక్ఫ్ బిల్లు సవరణ లోక్ సభలో ఆమోదం పొందడంతో ఇప్పుడు ఆతరువాత ఏమిటి,? అనే పరిస్థితి నెలకొంది. ఈనేపథ్యంలో ఏపీ రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ, న్యాయ శాఖ మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. గురువారం విజయవాడలోని సెక్రటేరియట్ లో ముస్లీం హక్కుల పోరాట సమితి నేత ఫరూక్ షిబ్లిగ్, మంత్రి ఓ ఎస్ డి ఖాజా హుసేన్, ఇతర మైనారిటీ నేతలతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది, ఏపీ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ తులసి రెడ్డి వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం.. అనంతర పరిణామాల పై చరించిన అనంతరం.. పలు సూచనలు చేశారు. వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పై ముస్లీం ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బిల్లులో ఇంకొన్ని సవరణలు, మార్పులు చేసే అవకాశం ఉందని తులసి రెడ్డి చెప్పారు. బిల్లు చట్టంగా మారి ఆమోదం పొంది.. అమలులోకి రావాలంటే రాజ్యసభలోనూ చర్చించి, ఆ తరువాత ఆమోదం పొందాల్సి ఉంటుందని తాతిరెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు. వక్ఫ్ బిల్లు సవరణ సమయంలో జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఇచ్చిన సూచనలు రాజ్యసభలో చర్చకు వచ్చే అవకాశం ఉందని ఆయన చెప్పారు. తులసి రెడ్డి చేసిన పలు సూచనలు ఎంతో బాగున్నాయని మంత్రి ఫరూక్ అభినందించారు. వక్ఫ్ బోర్డ్ బిల్లును ఫైనల్గా ఆమోదం పొందటానికి ముందు సీఎం చంద్ర బాబు నాయుడు, మంత్రి లోకేశ్ తో చర్చించి కేంద్రం దృష్టికి తీసుకువెళ్ళి నూతన వక్ఫ్ బోర్డు బిల్లుకు ముస్లీం మైనారిటీలకు మంచి జరిగేలా చర్యలు తీసుకుంటామని మంత్రి ఫారుక్ చెప్పారు.

# కంటి జబ్బుల పట్ల అప్రమత్తత అవసరం.

### -సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫీ.


పి. మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త ,డోన్

**ఆంధ్ర ప్రగతి డోన్ ఏప్రిల్ 03:** సమాజంలో అనేక మంది కంటి సంబంధ వ్యాధులతో బాధపడతున్నారని కంటి జబ్బుల పై ప్రతి ఒక్కరికి అవగాహణ అవసరమని 1960 నుంచి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 1 నుండి ఏప్రిల్ 7 వ తేదీవరకు అంధత్వ నివారణ వారోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. ప్రజల్లో కంటి జబ్బుల పై అవగాహణ కలిగించాలన్నదే ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశమని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి పేర్కొన్నారు. డయాబెటీస్ నియంత్రణలో లేని వారిలో డయాబెటిక్ రెటినోపతీ, గ్లూకోమా మరియు కాటారాక్ట్ లు కూడా త్వరగా ఏర్పడవచ్చు. ఈ రెండు వ్యాధులు కంటి చూపుపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. వీటిలో ఏ ఒక్కటి అశ్రద్ధ పరచినా అది కంటి చూపును మందగించటం లేదా అంధత్వానికి దారి తీస్తుందని వైద్య నిపుణులు తెలుపుతున్నారు. కావున ఆరు నెలలకు ఒకసారి తమ కంటిచూపు పరీక్ష చేయించుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. బ్లడ్ షుగర్ నియంత్రణలో వుంటే గణనీయంగా కంటి సమస్యలను తగ్గించుకోవచ్చు. డయాబెటిక్ రెటినోపతీ అనేది షుగర్ వ్యాధి రోగుల కంటి సమస్య.అది అంధత్వానికి కూడా దారి తీస్తుంది. కనుక ప్రారంభ దశలోనే తగిన చికిత్సలు చేయించుకుంటే కంటిని కాపాడుకోవచ్చని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.రోజువారీ అలవాట్లు మీ కంటి చూపును దెబ్బ తియ్యకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.ధూమపానం చెయ్యడం వల్ల మీ కంటి ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. ఇది క్యాటరాక్ట్ ప్రమాదాన్ని పెంచుతుంది కంటి రెటీనాకు వెళ్లే రక్త ప్రవాహంలో అడ్డంకులు ఏర్పడటం వల్ల మీ కంటిలో మచ్చలు (వలయాలు) ఏర్పడవచ్చు. కావున ధూమపానం చెయ్యరాదు. చాలామంది ఎన్నోసార్లు ఎలక్ట్రానిక్ పరికరాల స్క్రీన్స్ చూసి అసౌకర్యానికి గురవుతారు. దీని వలన మీ కళ్ళ నుండి నీరు కారటం (లేదా) కళ్లు అలసటకు గురవుతాయి. దీనినే "డిజిటల్ ఐ స్ట్రైన్" అని పిలుస్తారు. ఎలక్ట్రానిక్ పరికరాలను మితిమీరి వాడటం వల్ల, వాటి స్క్రీన్ పై నుండి వచ్చే నీలి కాంతికి కళ్ళు ప్రభావితం అవుతాయి. ఇది కళ్ళను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. అలా ఇది మీ నిద్రకు అంతరాయం కలిగించవచ్చు. రాత్రి మీరు పడుకునేటప్పుడు మీకు నిద్రాభంగం కలగవచ్చని వైద్యనిపుణులు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

ప్రతీ 6 నెలలకు ఒకసారి కంటి పరీక్షలను చేయించడం వల్ల మీరు గుర్తించలేని కంటి జబ్బులను నిరోధించవచ్చు.గ్లూకోమా అనేది కంటి వ్యాధి, ఇది చూపుకు సంబంధించిన నరాలపై ప్రభావాన్ని చూపుతుంది. కానీ ఇది చాలా మందికి తెలియదు ఎందుకంటే దీని ప్రారంభ దశలో వాటి లక్షణాలు అంత త్వరగా బయటపడవు. అందువల్ల తరచుగా కంటి పరీక్షలను చేయించుకుని ఆరోగ్యాలను కాపాడుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

# విరాట్ వేలి గాయం పెద్దదేమీ కాదు

## ఆర్సీబీ కోచ్ ఆండీ ఫ్లవర్ వివరణ -సిరాజ్ ను రిటైన్ చేసుకోనందుకు బాధ లేదు

గుజరాత్ టైటాన్స్ తో మ్యాచ్ సందర్భంగా గాయపడిన స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి సంబంధించిన అప్డేట్ వచ్చింది. ప్రస్తుత తన పరిస్థితిని గురించి ఆర్సీబీ కోచ్ ఆండీ ఫ్లవర్ వివరించాడు. విరాట్ కి అయిన వేలి గాయం పెద్దదేమీ కాదని, ప్రస్తుతం తాను ఫైన్ గానే ఉన్నాడని వ్యాఖ్యానించాడు. ఇక చిన్నస్వామి స్టేడియంలో జరిగిన లీగ్ మ్యాచ్ లో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లక 169 పరుగులు చేసింది. ఆల్ రౌండర్ లియామ్ లివింగ్ స్టన్ (40 బంతుల్లో 54, 1 ఫోర్, 5 సిక్సర్లు) టాప్ స్కోరర్ గా నిలిచాడు. హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్ మూడు వికెట్లతో సత్తా చాటాడు. అనంతరం గుజరాత్ ఛేదనను 17.5 ఓవర్లలో 2 వికెట్లకు 170 పరుగులు చేసి, పూర్తి చేసింది. బ్యాటర్ జోస్ బట్లర్ (39 బంతుల్లో 73 నాటౌట్, 5 ఫోర్లు, 6 సిక్సర్లు) విధ్వంసక ఫిఫ్టీతో చెలరేగాడు. తాజా విజయంతో గుజరాత్ పాయింట్ల పట్టికలో టాప్-4కి ఎగబాకింది. నిజానికి ఆర్సీబీ తరపునే సిరాజ్ కు గుర్తింపు వచ్చింది. ఐపీఎల్లో ఆడిన తరవాత కోహ్లీ ప్రోత్సాహంతో జాతీయ జట్టు వరకు చేరుకున్నాడు. ఇక గతేడాడి వేలంలో సిరాజ్



ను ఆర్సీబీ రిటైన్ చేసుకోలేదు. దీంతో గుజరాత్ టైటాన్స్ తనను వేలంలో దక్కించుకుంది. ఇక బెంగళూరులో ఆడిన అనుభవం ఉన్న సిరాజ్.. పరిస్థితులను బాగా ఉపయోగించుకుని మూడు వికెట్లు సాధించాడు. దీంతో గుజరాత్ ఈ మ్యాచ్ లో పై చేయి సాధించింది. సిరాజ్ ను రిటైన్ చేసుకోనందుకు బాధేమీ లేదని, ప్రస్తుతమున్న బౌలింగ్ లైనప్ తో హేపీగానే ఉన్నామని ఫ్లవర్ తెలిపాడు. పవర్ ప్లేలో దూకుడుగా ఆడబోయి, ఆర్సీబీ బొక్కాబోర్లా పడింది. వేగంగా పరుగులు సాధించాలని చూసి, నాలుగు వికెట్లన పవర్ ప్లేలో కోల్పోయామని, అదే దెబ్బకొచ్చిందని ఫ్లవర్ తెలిపాడు. ఇక జీటీ మాత్రం.. ఛేదనలో నింపాదిగా ఆడి, వికెట్లను కాపాడుకుని, చివర్లో విజృంభించిందని ప్రశంసించాడు. ఇక ఈ మ్యాచ్ లో ఫలితం ద్వారా టోర్నీలో ఆర్సీబీ తొలి పరాజయాన్ని ఎదుర్కొంది. మరోవైపు జీటీ మాత్రం రెండో విజయాన్ని సాధించింది. ప్రస్తుత పాయింట్ల పట్టికను పరిశీలించినట్లయితే తాజా ఫలితంతో ఆర్సీబీ టాప్ ప్లేస్ నుంచి మూడో స్థానానికి దిగజారింది. గుజారత్ టైటాన్స్ నాలుగో ప్లేస్ ను దక్కించుకుంది. ఇక గురువారం మాజీ చాంపియన్స్ సన్ రైజర్స్ హైదరాబాద్, డిఫెండింగ్ చాంపియన్స్ కోల్కతా నైట్ రైడర్స్ తో తలపడ్నుతుది. గతేడాది ఆడిన మూడు మ్యాచ్ ల్లో కోల్ కతానే నెగ్గింది. లీగ్ మ్యాచ్ లో నాలుగు పరుగులతో నెగ్గిన కేకేఆర్.. ఆ తర్వాత జరిగిన క్వాలిఫయర్ 1, ఫైనల్లో ఎనిమిదేసి వికెట్లతో విజయం సాధించింది. దీంతో ఈ సారి కేకేఆర్ పై విజయం సాధించాలని సన్ పట్టుదలగా ఉంది.



# శుభ్‌మన్ గిల్ పోస్ట్ వైరల్

చిన్నస్వామి వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై గుజరాత్ టైటాన్స్ ఘన విజయం సాధించింది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ 8 వికెట్ల తేడాతో నెగ్గింది. ఆర్సీబీ నిర్దేశించిన 170 పరుగుల లక్ష్యాన్ని గుజరాత్ 17.5 ఓవర్లలోనే ఛేదించింది. అయితే మ్యాచ్ అనంతరం గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ షేర్ చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. ఇది విరాట్ కోహ్లీకి కౌంటర్ ఇస్తున్నట్లుగా ఉందంటూ నెటిజన్లు అభిప్రాయదుతున్నారు. 170 పరుగుల ఛేదనను గుజరాత్ దీటుగానే ఆరంభించింది. కానీ, అంతలోనే 4.4 ఓవర్ వద్ద తొలి వికెట్ కోల్పోయింది. భువనేశ్వర్ కుమార్ బౌలింగ్‌లో ఓపెనర్ గిల్ (14 పరుగులు) క్యాచౌట్‌గా పెవిలియన్ చేరాడు. అయితే గిల్ ఔటైనప్పుడు విరాట్ కోహ్లీ గట్టిగా అరుస్తూ సెలబ్రేట్ చేసుకున్నాడు. ఆ సమయంలో ప్రేక్షకుల అరుపులతో స్టేడియం ఒక్కసారిగా మార్మోగిపోయింది. మీటర్‌పై శబ్దం 126 డెలిబుల్స్‌గా నమోదైంది. అయితే తాను ఔటైన సందర్భంలో ప్రత్యర్థి జట్టు అతిగా సంబరాలు చేసుకోవడంపైనే గిల్ కౌంటర్ ఇచ్చాడని అభిమానులు కామెంట్ చేస్తున్నారు.'ఈ గ్రౌండ్‌లో ఆర్సీబీని 170 పరుగుల్లోపే కట్టడి చేయడం బాగుంది. పిచ్ కూడా ఒక్కోసారి ఒక్కోలా స్పందిస్తుంటుంది. ఇక్కడ 250ం స్కోర్ చేసే ఛాన్స్ కూడా అయితే త్వరగా వికెట్లు తీస్తేనే ప్రత్యర్థిపై ఆధిపత్యం ప్రదర్శించేందుకు వీలుంటుంది. తొలి 8 ఓవర్లలో ఫాస్ట్ బౌలర్లకు మంచి ఆరంభం దక్కింది. త్వరగా ఆర్సీబీ వికెట్లు తీస్తేనే మ్యాచ్‌పై పట్టు దొరుకుతుందని భావించాం. మా బౌలర్లు కూడా అలాగే శ్రమించారు. పిచ్‌ను బట్టి మా బ్యాటింగ్‌లో మార్పులు చేసుకున్నాం' అని మ్యాత్ తర్వాత గిల్ పేర్కొన్నాడు.తాజా మ్యాచ్‌తో గుజరాత్‌కు రెండో విజయం సాధించింది. ప్రస్తుతం 4 పాయింట్లతో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు మూడింట్లో రెండు మ్యాచ్‌ల్లో గెలుపుతో ఆర్సీబీ ఖాతాలో కూడా 4 పాయింట్లు ఉన్నాయి. మెరుగైన రన్‌రేట్ కారణంగా ఆర్సీబీ మూడో స్థానంలో ఉంది.



# కోల్‌కతా ఘనవిజయం.. సన్‌రైజర్స్ కు మరో ఓటమి

స్వంత మైదానం ఈడెన్ గార్డెన్స్‌లో కూడా కోల్‌కతా బ్యాటర్లు, బౌలర్లు చెలరేగారు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై తమ హవాను కొనసాగించారు. ఏకంగా 70 పరుగుల తేడాతో విజయం సాధించారు. ఈ సీజన్‌లో హైదరాబాద్‌కు ఇది వరుసగా మూడో పరాజయం. కోల్‌కతాకు ఈ సీజన్‌లో ఇది రెండో గెలుపు. స్వంత మైదానం ఈడెన్ గార్డెన్స్‌లో కూడా కోల్‌కతా బ్యాటర్లు, బౌలర్లు చెలరేగారు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై తమ హవాను కొనసాగించారు. ఏకంగా 70 పరుగుల తేడాతో విజయం సాధించారు. ముందు బ్యాటింగ్‌లో వెంకటేష్ అయ్యర్ (29 బంతుల్లో 3 సిక్స్‌లు, 7 ఫోర్లతో 60), రఘువంశీ (50) తర్వాత వైభవ్ అరోరా (3/29) రాణించడంతో కోల్‌కతా సునాయాస విజయం సాధించింది. ఈ సీజన్‌లో హైదరాబాద్‌కు ఇది వరుసగా మూడో పరాజయం. కోల్‌కతాకు ఈ సీజన్‌లో ఇది రెండో గెలుపు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతాకు ఆరంభంలోనే గట్టి షాక్ తగిలింది. డికాక్ (1)ను ప్యాట్ కమిన్స్, సునీల్ నరైన్ (7)ను మహ్మద్ షమీ పెవిలియన్‌కు చేర్చాడు. 16 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన కోల్‌కతాను రహానే, రఘువంశీ ఆదుకున్నారు. వీరిద్దరూ కలిసి మూడో వికెట్‌కు 80 పరుగులు జోడించారు. ఆ తర్వాత వెంట వెంటనే వీరిద్దరూ అవుటైపోయారు. ఆ దశలో క్రీజులోకి వచ్చిన వెంకటేష్ అయ్యర్ (60), రింకూ సింగ్ (32) వేగంగా బ్యాటింగ్ చేసి కీలకమైన పరుగులు చేశారు. దీంతో కోల్‌కతా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 200 పరుగులు చేసింది. హైదరాబాద్ బౌలర్లలో కమిన్స్, షమీ, అన్సారీ, మెండిస్, హర్షల్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు.అనంతరం ఛేజింగ్‌కు దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఈ భారీ ఛేజింగ్‌లో కీలకమైన ట్రావిస్ హెడ్ (4)ను వైభవ్ అరోరా తొలి ఓవర్లనే అవుట్ చేశాడు. ఆ వెంటనే అభిషేక్ శర్మ (2), ఇషాన్ కిషన్ (2) కూడా పెవిలియన్ చేరారు. కొద్దిసేపు క్రీజులో ఉన్న నితీష్ (19), మెండిస్ (27) మంచి ఆరంభాన్ని భారీ స్కోరుగా మర్చలేకపోయారు. అనికేత్ వర్మ (6) కూడా ఎక్కువసేపు క్రీజులో ఉండలేకపోయాడు. క్లాసెన్ (33) వేగంగా ఆడే క్రమంలో అవుటయ్యాడు. దీంతో హైదరాబాద్ 16.4 ఓవర్లలో 120 పరుగులకు ఆలౌటైంది. కోల్‌కతా బౌలర్లలో వైభవ్ అరోరా, వరుణ్ మూడేసి వికెట్లు తీశారు. రసెల్ రెండు వికెట్లు పడగొట్టాడు. హర్షిత్ రాణా, సునీల్ నరైన్ ఒక్కో వికెట్ తీశారు.



# మీరు జర్నలిస్ట్‌లా.. స్క్రిప్ట్ రైటర్లా?

## ఓ మీడియా ప్రతినిధిపై సూర్యకుమార్ యాదవ్ ఆగ్రహం

ఓ మీడియా ప్రతినిధిపై టీమిండియా టీ20 కెప్టెన్, ముంబై ఇండియన్స్ స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. 'మీరు జర్నలిస్ట్‌లా.. స్క్రిప్ట్ రైటర్లా'అని మండిపడ్డాడు. తనపై తప్పుడు కథనాలను ప్రచురించారని సోషల్ మీడియా వేదికగా అసహనం వ్యక్తం చేశాడు.టీమిండియా యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్.. దేశవాళీ క్రికెట్‌లో ముంబై జట్టును వీడుతున్నట్లు వార్తలు వచ్చాయి. వచ్చే సీజన్ నుంచి అతను గోవాకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ విషయాన్ని జైస్వాల్ కూడా అంగీకరించాడు. గోవా జట్టు కెప్టెన్సీ ఆఫర్ ఇవ్వడంతోనే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపాడు. ముంబై క్రికెట్ అసోసియేషన్‌కు తాను ఎంతో రుణపడి ఉంటానని కూడా చెప్పాడు. జాతీయ జట్టు తరఫున మ్యాచ్‌లు లేనప్పుడు గోవా తరఫున దేశవాళీ మ్యాచ్‌లు ఆడుతానని తెలిపాడు. అయితే యశస్వి జైస్వాల్‌తో పాటు ముంబై జట్టులోని ఇతర ఆటగాళ్లతో కూడా గోవా క్రికెట్ అసోసియేషన్ టచ్‌లో ఉందని ఓ మీడియా కథనాన్ని ప్రచురించింది. అందులో సూర్యకుమార్ యాదవ్ కూడా ముంబై జట్టును వీడేందుకు సిద్దమయ్యాడని పేర్కొంది. ఈ కథనంపై ఆగ్రహం వ్యక్తం చేసిన సూర్యకుమార్ యాదవ్.. అందుకు సంబంధించిన స్క్రీన్ షాట్‌ను షేర్ చేస్తూ సదరు జర్నలిస్ట్‌పై మండిపడ్డాడు. కామెడీ సినిమాలు చూడటం మానేసి ఇలాంటి వార్తలు చదవడం మొదలుపెడుతానని సెటైర్లు పేల్చాడు.'నువ్వు స్క్రిప్ట్ రైటరా? జర్నలిస్ట్‌వా..? ఇక నుంచి నవ్వుకోవాలంటే కామెడీ సినిమాలు చూడటం మానేసి ఈ ఆర్టికల్స్ చదవడం మొదలుపెట్టాలి. ఇదో చెత్త కథనం' అని సూర్యకుమార్ యాదవ్ ట్వీట్ చేశాడు. సూర్య విమర్శలతో సదరు మీడియా సంస్థ ఈ ఆర్టికల్‌ను అప్‌డేట్ చేసింది. సూర్యకుమార్ యాదవ్ ఈ వార్తలను ఇంకా ధృవీకరించలేదని పేర్కొంది.





# అత్యధిక వికెట్లు తీసిన పేసర్ల జాబితాలో భువీ

ఐపీఎల్ 2025లో జరిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లో, భారత అనుభవజ్ఞులైన పేసర్ భువనేశ్వర్ కుమార్ చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన పేసర్ల జాబితాలో భువి మూడో స్థానాన్ని దక్కించుకున్నాడు. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో, తొలుత బ్యాటింగ్ చేసిన ఆతిథ్య జట్టు 169 పరుగులు చేసింది. అనంతరం గుజరాత్ టైటాన్స్ బ్యాటింగ్ ప్రారంభించగా, భువనేశ్వర్ కుమార్ తన స్వింగ్ బౌలింగ్‌తో మొదటి బ్లోనే ఇచ్చాడు. పవర్‌ప్లేలో గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను అవుట్ చేసి, జట్టుకు కీలకమైన ముందంజ అందించాడు.ఐదో ఓవర్ నాలుగో బంతికి గిల్ భారీ షాట్ ఆడాలని ప్రయత్నించాడు. అయితే, బాల్ మిస్టైమ్ అవ్వడంతో లియామ్ లివింగ్‌స్టోన్ అద్భుతమైన క్యాచ్ పట్టి అతన్ని పెవిలియన్‌కు పంపాడు.ఈ వికెట్‌తో, భువనేశ్వర్ ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన పేసర్ల జాబితాలో డ్వేన్ బ్రావో రికార్డును సమం చేశాడు. ఇప్పుడు భువనేశ్వర్ కుమార్ 183 వికెట్లతో బ్రావో సరసన చేరాడు. భువనేశ్వర్ తక్కువ మ్యాచ్‌ల్లోనే ఈ ఘనత సాధించడంతో ఇది మరింత ప్రత్యేకంగా మారింది. అతడు 178 ఇన్నింగ్స్‌ల్లో 183 వికెట్లు తీసి, 158 ఇన్నింగ్స్‌ల్లో 183 వికెట్లు తీసిన బ్రావోతో సమంగా నిలిచాడు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# పెళ్లి విషయంలో ప్రదీప్ క్లారిటీ



బుల్లితెర యాంకర్ గా బాగా పాపులర్ అయిన ప్రదీప్ మాచిరాజు ఇప్పటికీ బ్యాచిలర్ గానే కంటిన్యూ అవుతున్నాడు. అయితే గత కొంత కాలంగా ప్రదీప్ పెళ్లి గురించి సోషల్ మీడియాలో వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. ప్రదీప్ ఓ రాజకీయ నాయకురాలితో ప్రేమలో ఉన్నాడని, ఆమెనే పెళ్లి చేసుకోబోతున్నాడని వార్తలు వస్తున్నాయి. ఈ వార్తలపై ప్రదీప్ ను అడగ్గా సమాధానం చెప్పాడు. టైమ్ వచ్చినప్పుడు పెళ్లి చేసుకుంటానని చెప్తున్న ప్రదీప్, తాను ప్రస్తుతానికైతే పెళ్లి గురించి ఎలాంటి ప్లాన్స్ చేసుకోలేదని, ఇప్పుడైతే తన టార్గెట్, ఫోకస్ మొత్తం కెరీర్ పైనే ఉందని, ముందు కెరీర్ లో సెటిల్ అయి ఆ తర్వాత లైఫ్ లో సెటిల్ అవాలనుకున్నట్టు చెప్పాడు. తాను ఫిక్స్ చేసుకున్న టార్గెట్ కు చేరుకోవడానికి కొంత లేటయిందని, అందుకే తన లైఫ్ లో మిగిలిన విషయాలను కూడా లేటవుతూ వస్తున్నాయని ప్రదీప్ చెప్పుకొచ్చాడు. సరైన టైమ్ వచ్చినప్పుడు అన్నీ సరిగ్గానే జరుగుతాయంటున్న ప్రదీప్, పొలిటీషియన్ తో పెళ్లి గురించి మాట్లాడుతూ తాను కూడా ఆ వార్తలు విన్నానని, అప్పట్లో రియల్ ఎస్టేట్ ఫ్యామిలీకి చెందిన అమ్మాయితో తన పెళ్లి అన్నారని, ఇప్పుడు రాజకీయ నాయకురాలితో అంటున్నారని, తర్వాత ఏదొక క్రికెటర్ తో పెళ్లి అంటారేమో అని, అవన్నీ కేవలం రూమర్లేనని అన్నాడు. ఆర్జేగా కెరీర్ ను మొదలుపెట్టిన ప్రదీప్ తర్వాత యాంకర్ గా ఆ తర్వాత నటుడిగా పలు సినిమాలు చేశాడు. తర్వాత 30 రోజుల్లో ప్రేమించడం ఎలా అనే సినిమాతో హీరోగా మారి ఇప్పుడు తన రెండో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అయ్యాడు. ప్రదీప్ హీరోగా నటించిన రెండో సినిమా అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి ఏప్రిల్ 11న రిలీజ్ కానుందిఈ సినిమాతో నితిన్, భరత్ డైరెక్టర్లుగా టాలీవుడ్ కు పరిచయమవుతున్నారు. ఈ సినిమాలో దీపికా పిల్లి హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమా సక్సెస్ విషయంలో ఎంతో కాన్ఫిడెంట్ గా ఉన్న ప్రదీప్ ప్రస్తుతం అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి ప్రమోషన్స్ లో బిజీగా ఉంటూ అడిగిన ప్రతీ ఒక్కరికీ ఇంటర్వ్యూలిస్తూ సినిమా గురించి, తన కెరీర్ గురించి ఇంట్రెస్టింగ్ విషయాలను చెప్తూ వార్తల్లో నిలుస్తున్నాడు.

# సిద్ధూ జొన్నలగడ్డ 'జాక్' ట్రైలర్



సిద్ధూ జొన్నలగడ్డ, వైష్ణవి చైతన్య జంటగా బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'జాక్'. కొంచెం క్రాక్ అనేది ట్యాగ్ లైన్. ఈ మూవీ ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఎస్వీసీసీ బ్యానర్ పై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మాణంలో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి ఇప్పటికే టీజర్, రెండు పాటలు విడుదలయ్యాయి. తాజాగా మేకర్స్ ఈ మూవీ ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. సిద్ధూ మార్కు కామెడీ టైమింగ్ ని వాడుకుంటూనే యాక్షన్, ఫన్ రెండింటిని దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్ బ్యాలన్స్ చేసిన తీరు ఆసక్తి గొలిపేలా ఉంది. తన మిషన్ పేరు బటర్‌ఫ్లై అంటూ సిద్ధూ సందడి చేశారు. ట్రైలర్ చివర్లో రొమాన్స్ గురించి సిద్ధూ చెప్పే డైలాగులు, నాన్నగా నటించిన నరేశ్ తో పండించిన హాస్యం యూత్ ని టార్గెట్ చేసుకున్నాయి. అలాగే హీరోతో ప్రకాశ్‌రాజ్ సంభాషణలు కూడా ఆకట్టుకునేలా ఉన్నాయి.

# శ్రీకాళహస్తీలో పూజా హెగ్డే ప్రత్యేక పూజాలు..



జిల్లాలోని శ్రీకాళహస్తీలో ప్రముఖ హీరోయిన్ పూజా హెగ్డే సందడి చేశారు. గురువారం శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని కుటుంబ సభ్యులతో కలసి పూజా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న పూజా.. అనంతరం రాహు కేతు సర్ప దోష నివారణ పూజలు చేశారు. ఆ తర్వాత శ్రీ వాయు లింగేశ్వర స్వామి సమేత శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక దేవిని దర్శించుకున్నారు. వేద పండితులు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందజేశారు.కాగా, పూజా హెగ్డే ప్రస్తుతం తమిళ్ లో రెట్రో సినిమా చేస్తున్నారు.ఇందులో సూర్యకు జోడీగా పూజా నటిస్తోంది.ఇక, తెలుగులో మాత్రం ఆమె.. ఇప్పటివరకు ఏ చిత్రాన్ని అంగీకరించలేదు. కొన్ని చిత్రాలు ఫ్లాప్ కావడంతో ఈ అమ్మడుకు అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో ఆచి తూచి సినిమాలను ఎంపిక చేస్తోంది పూజా.



# అమ్మకు అచ్చు గుద్దిన అందం !

## అవంతిక ఖుష్బూ

కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. రాధ కుమార్తెలిద్దరు కార్తీక, తులసి ఇద్దరు ఎంట్రీ ఇచ్చారు. కానీ ఇండస్ట్రీలో వాళ్లు సక్సెస్ కాలేదు. కొన్ని సినిమాలు చేసి వెనుదిరిగారు. అలాగే యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య కూడా లాంచ్ అయింది. కానీ ఆమె కూడా నిలదొక్కుకోలేకపోయింది. వివాహం చేసుకుని ఓఇంటిదైంది. కార్తిక కూడా పెళ్లి చేసుకుని స్థిరపడింది. ఇలా కెలికితే కొంత మంది భామల పేర్లు తెరపైకి వస్తాయి. అయితే ఇప్పుడా సెంటిమెంట్ ని బ్రేక్ చేస్తూ ముందకు సాగాల్సిన బాధ్యత ఈ నయ వారసురాళ్లపై ఉంది.

సుందర్ .సి-ఖుష్బూలకు ఇద్దరు అందమైన కుమార్తెలు అవంతిక, ఆనందిత ఉన్నారు. అవంతిక అయితే అచ్చంగా అమ్మనే పోలి ఉంటుంది. ఖుష్బూ నోట్లో నుంచి ఊడిపడినట్లే ఉంటుంది. ఇటీవలే ఇద్దరు చదువులు కూడా పూర్తి చేసారు. ఈ నేపథ్యంలో అవంతిక మ్యాకప్ వేసుకోవడానికి రెడీ అవుతోంది. తాజాగా అమ్మడు ఓ ఫోటోషూట్ లో పాల్గొంది. బ్రౌన్ కలర్ బ్లౌజ్ పై షర్ట్ ధరించి నేలపై కూర్చుని కెమారాకి వివిధ భంగిమల్లో ఫోజులిచ్చింది. కవ్వించే కిల్లర్ లుక్ లో కట్టిపడేసింది. అమ్మడి ఎదపై సొగసైన టాటూ తో వావ్ అనిపించింది. రింగుల జుత్తు అంతే హైలైట్ అవుతుంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. అవంతిక స్పీడ్ చూస్తుంటే? నటిగా తెరంగేట్రం చేయడం కోసమే ఇలా సిగ్నెల్స్ పంపించిందని తెలుస్తోంది. తల్లిదండ్రులు ఇద్దరు సినిమా రంగంలోనే కొన సాగుతున్నారు. డాడ్ డైరెక్టర్ గా..మామ్ నటిగా పని చేస్తూనే ఉన్నారు. కాబట్టి సరైన టైమ్ చూసి అవంతి కను లాంచ్ చేయడమే ఆలస్యం.

# 'ఫణి'లో నటనకు కేథరీన్‌కు నేషనల్ అవార్డ్ వస్తుంది



టాలెంటెడ్ డైరెక్టర్ డాక్టర్ వీఎన్ ఆదిత్య రూపొందిస్తున్న గ్లోబల్ మూవీ ఫణి. ఈ థ్రిల్లర్ సినిమాను ఓ.ఎం.జీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఏయు అండ్ ఐ స్టూడియో సమర్పణలో డాక్టర్ మీనాక్షి అనిపిండి నిర్మిస్తున్నారు. ఫణి సినిమాలో బ్యూటిఫుల్ హీరోయిన్ కేథరీన్ ట్రెసా లీడ్ రోల్ లో నటిస్తున్నారు. మహేశ్ శ్రీరామ్‌కీ రోల్ చేస్తున్నారు. హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, ఇతర ప్రపంచ భాషల్లో ఫణి సినిమాను విడుదల చేయబోతున్నారు. హైదరాబాద్‌లో ఘనంగా జరిగిన ఈవెంట్ లో దర్శకేంద్రుడు కె రాఘవేంద్రరావు చేతుల మీదుగా ఫణి సినిమా మోషన్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె రాఘవేంద్రరావు మాట్లాడుతూ "ఆదిత్య కొత్త వాళ్లతో సినిమా చేయగలడు, స్టార్స్ తోనూ రూపొందించగలడు.వారి సోదరి మీనాక్షి నిర్మాణంలో ఫణి సినిమా చేస్తున్నాడు. కేథరీన్ అంటే సరైనోడులో ఎమ్మెల్యే గుర్తొస్తుంది. ఈ సినిమాలో ఎలాంటి రోల్ లో కనిపిస్తుందనే ఆసక్తి కలుగుతోంది. ఫణి సినిమా మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నా"అని అన్నారు. ప్రొడ్యూసర్, మ్యూజిక్ డైరెక్టర్ డా.మీనాక్షి అనిపిండి మాట్లాడుతూ "మా ఓ.ఎం.జీ ప్రొడక్షన్స్‌లో ఫస్ట్ మూవీగా ఫణి సినిమాను నిర్మించాం. మొదట్లో చిన్న చిత్రంగా మొదలుపెట్టినా ఆ తర్వాత గ్లోబల్ మూవీగా తయారైంది. ఫణి సినిమాలో కేథరీన్ నటనకు నేషనల్ అవార్డ్ వస్తుంది. ఈ చిత్రంలో కేథరీన్‌తో పాటు పాము క్యారెక్టర్ కీలకంగా ఉంటుంది"అని తెలిపారు. హీరోయిన్ కేథరీన్ ట్రెసా మాట్లాడుతూ %-% "ఫణి సినిమా కోసం ఆదిత్య నన్ను సంప్రదించినప్పుడు పాములంటే నాకు భయం, పాముతో నేను చేయాల్సిన సీన్స్ అన్నీ సీజీలో చేయాలని కోరాను.ఆయన సరే అన్నారు. అయితే షూటింగ్ చివరలో పాము కాంబినేషన్‌లో నాతో సీన్స్ చేయించారు. ఒకసారి సీన్ పూర్తయ్యేసరికి పాము నా ముఖానికి దగ్గరగా ఉంది. నా ఫీలింగ్ ఎలా ఉంటుందో ఊహించుకోండి. ఇలాంటి తరహా సినిమా నేను ఇప్పటిదాకా చేయలేదు"అని తెలియజేశారు. డైరెక్టర్ డా.వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ "ఫణి సినిమాను కేథరీన్ ఒప్పుకోవడంతో మరో స్థాయికి వెళ్లింది. అలా చివరకు గ్లోబల్ మూవీగా మారింది. కేథరీన్ మా సినిమాను ఒప్పుకున్నప్పటి నుంచి ఇప్పటిదాకా ఎంతో అంకితభావంతో పనిచేస్తోంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హీరో మహేశ్ శ్రీరామ్, శాస్త్రి అనిపిండి, పద్మనాభరెడ్డి, కాశీ విశ్వనాథ్, పద్మ పాల్గొన్నారు.

# 60వ సినిమాతో దిల్ రాజు ప్రయోగం



ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ 60వ సినిమాను అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రానికి దిల్ రాజు, శిరీష్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటివరకు ఈ సంస్థ ఎన్నో గుర్తుండిపోయే సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చింది. ఇప్పుడు అదే స్థాయిలో కొత్త కథనంతో మరో ప్రయోగానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రంలో యువ నటుడు ఆశిష్ హీరోగా మరో డిఫరెంట్ పాత్రలో కనిపించబోతున్నాడు.ఇప్పటికే పలు చిత్రాలతో తనకు ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ఆశిష్‌కి ఇది మరింత ప్రత్యేకతను తెచ్చిపెట్టే అవకాశం. ఈ సినిమాలో అతను పూర్తిగా బోల్డ్, విలేజ్ బ్యాక్ డ్రాప్ పాత్రలో కనిపించనున్నాడు. హైదరాబాద్ నగరంలో ఉన్న ఓ చిన్న తెలంగాణ సంగీత బృందం ఆధారంగా ఈ కథ సాగనుందట. కథలో విలేజ్ నేటివిటి, ఎమోషనల్ థీమ్ ప్రధానంగా ఉంటాయని సమాచారం.ఈ సినిమా ద్వారా దర్శకుడిగా ఆదిత్య రావు గంగాసాని పరిచయం అవుతున్నాడు. ఈ చిత్రం కోసం కొత్త నటులకు అవకాశం ఇవ్వాలన్న ఉద్దేశంతో సినిమాకు సంబంధించిన బృందం భారీగా కళాకారుల ఎంపిక ప్రకటనను విడుదల చేసింది. ముఖ్యంగా హైదరాబాద్ యాసలో మాట్లాడగలవారిని కోరుతున్నారు. నూతన కళాకారులు వీడియోలు పంపించాలని, మొబైల్ వీడియోలు, స్వీయ చిత్రం ఆధారంగా ఎంపిక చేసేది కాదని స్పష్టంగా తెలిపారు. ఇది నటనకు ప్రాముఖ్యత ఇచ్చే మంచి ఆరంభంగా భావించవచ్చు.దర్శకుడు ఆదిత్య రావు ఇప్పటివరకు కొన్ని చిన్నపాటి కథలకు రచయితగా పని చేశాడు. ఇప్పుడు ఓ పెద్ద నిర్మాణ సంస్థ ద్వారా తన దర్శకత్వ పయనాన్ని ప్రారంభించనున్నాడు. కొత్త దర్శకులకు అవకాశమిచ్చే విషయంలో దిల్ రాజు ముందుండటం ఇప్పటివరకు మనం చూశాం. అదే విధంగా ఈ సినిమాలో కూడా నూతన ఆర్టిస్టులతో ప్రేక్షకులను ఆకట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారు.తెలంగాణ సంగీత బృందం నేపథ్యంగా ఉండే ఈ కథలో యువత జీవితం, వారి కలలు హైలెట్ కానున్నాయట. భావోద్వేగంతో పాటు, నిజ జీవితంలోని సంఘటనలకు సమాంతరంగా సాగే విధంగా ఈ చిత్రం రూపొందనుందట. ఉత్కంఠను కలిగించే విధంగా కథని తీర్చిదిద్దేందుకు చిత్రబృందం శ్రమిస్తోందని తెలుస్తోంది. మొత్తంగా ఈ చిత్రం యువతకు సరికొత్త అనుభూతిని అందించేలా ఉంటుందని భావిస్తున్నారు. ఆశిష్‌కి ఇది ఓ బిగ్ బ్రేక్ కావచ్చని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇక త్వరలొనే మరిన్ని అప్డేట్స్ అందించనున్నారు.